# విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| విలియంకేరి......... | ఆంద్రూస్ దావల | 4 |
| ఇండియా దేశములో.... | గుండాబత్తిని | 6 |
| ఫాదర్ హయ్యర్ | ప్రొ॥టి.యస్.వి.ప్రసాదరావు, గుంటూరు | 8 |
| లోకం తీరు | హన్నాకృప డెస్క్ | 10 |
| మీరు బైబిలంతా చదివేశారా? | హన్నాకృప డెస్క్ | 11 |
| జూన్ నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్ , ఏలూరు | 13 |
| విశ్వాసంలో .... | కొడవటికంటి | 14 |
| క్రీ॥శే॥వై.యస్.చిన్నకొండా రెడ్డి | శ్రీ.వై.యస్.ప్రకాశ్ రెడ్డి , పులివెందుల | 18 |
| సాక్ష్యము | శ్రీమతి శారా అబ్రాహాము , కాకినాడ | 20 |
| హృదయాలు | గుండాబత్తిని | 21 |
| గొల్లపల్లి నతనయేలు | ఎన్.యమ్.సుందరమణి గిడియన్ | 22 |
| బేర్ బాప్టిస్టు చర్చి | కె.జె.డబ్ల్యు.జయకుమార్ | 24 |
| యిర్మియా ప్రవక్త | కొడవటికంటి | 26 |
| యేసుకథ | కొడవటికంటి | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

**9866716506**


**సంవత్సర కానుక : రూ. 200/-**

**ప్రియపాఠకులారా మీరు పంపే కానుక 500/- మించినప్పుడే ఆన్‌లైన్‌లో వేయండి.**


# HANNA KRUPA ®

**Christian Devotional Monthly Magazine**

**సంపుటి : 10** **సంచిక : 12**


THE NATIONAL CHURCH OF INDIA 1958

## ప్రభువగు యెహోవాయే నాకు బలము

ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**

బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అకౌంట్ హోల్డర్: కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు సెల్ : 9866716506

# జీవనమంతయు...



మనిషి జీవించటానికి మూలము నీరు. ఈ నీరు ఎక్కడ దొరుకుతుందో అక్కడ మనిషి తన ఉనికిని ఏర్పాటు చేసుకొన్నాడు. నీరు లేని చోటు స్మశానమే అవుతుంది.

అబ్రామును నీరు సమృద్ధిగా లభించే స్థలము "ఊరు" అనే చోట ఎఫ్రటీస్ నదిఒడ్డున ఉన్న ఊరినుండి "నేను నీకు చూపించే ఊరికి బయలుదేరమన్నాడు." అబ్రాము ఆస్థి అంతా పశువులే! వాటికి జీవం నీరు. నీరు దొరకని ప్రాంతం – అంటే నదులు, కాలువలులేని ప్రాంతము కనానుకు తీసుకొని వచ్చాడు.

ఇశ్రాయేలీయులతో మోషే – మీరు స్వాధీనపరచు కొనబోవు దేశము మీరు బయలుదేరివచ్చిన ఐగుప్తు దేశము వంటిదికాదు. అక్కడ విత్తనములు విత్తి, కూరతోటకు నీరు కట్టినట్లు నీ కాళ్ళతో చేలకు నీరు కట్టాలి. అయితే మీరు నదిదాటి స్వాధీనపరచుకొనుటకు వెళుచున్న దేశము కొండలు గల దేశము. అది ఆకాశ వర్షమును త్రాగును. అది నీ దేవుడైన యెహోవా లక్ష్యపెట్టు దేశము. నీ దేవుడైన యెహోవా కన్నులు సంవత్సరాది మొదలుకొని సంవత్సరాంతము వరకు ఎల్లప్పుడు దానిమీద ఉండును.

దేవుడు ఇశ్రాయేలీయులకిచ్చిన దేశములో కొండలు, లోయలు, ఉన్నవేకాని – జలపాతాలుకాని, చెరువులే కానీ, నదులేకానీ లేవు. దానినే ఆయన పాలు తేనెలు ప్రవహించుదేశము అంటున్నాడు. పాలు తేనెలు ప్రవహించు టకు పశువులు, అడవులు లేవు.

ఇశ్రాయేలీయుల సంఖ్యలో లక్షమంది – ఓ నది ప్రక్కన నడిస్తేనే కాని వారి దాహము తీరదు. అయితే అరణ్యములో ఆయన బండను చీల్చి సముద్రమంత సమృద్ధి గా వారికి నీరు త్రాగించెను.

అంటే ఓ మనిషికాని, ఓ ఊరుకాని ఓ దేశము కాని ఈ లోకములో పాలు తేనెలు త్రాగి జీవించటానికి ఆ మనిషికి అందుబాటులో ఉన్న వనరులు మూలము కాదని, యెహోవా సెలవిచ్చిన ప్రతి మాటవలన మనుష్యులు బ్రతుకుదురని వారితో అన్నాడు.

నాటి ఇశ్రాయేలీయులు అరణ్యములో నలభై సంవత్సరములు జీవించినా తర్వాత కనానులో జీవించినా యెహోవా మాట వలననే – అనే సంగతి మరచిపోకూడదు.

ఈనాడు మానవజాతి మనుగడ కొరకు ఏర్పరచు కొనిన కట్టడాలు, కట్టుబాట్లు దేవుని నోటి మాటవలన జీవించేవిగా ఉండకపోతే అవన్నీ అనర్థాలే!

పిల్లలు పుట్టకుండా ఎందరో ఆపరేషన్లు చేయించు కుంటున్నారంటే ఈ కాలంలో బ్రతకలేరు, బ్రతికించలేము అంటున్నారు. దేవుడు భూమిని నింపమని ఆశీర్వదించితే నేటి ప్రకృతి అనర్థాలన్నిటికి మానవజాతి సంఖ్య పెరగటమే కారణం అని మేధావులు చెప్తున్నారు.

రేపటి కొరకు దాచుకో, బిడ్డలకొరకు ఆస్థులు సంపాదించి, వృద్ధాప్యం కొరకు కూడబెట్టు అనే నినాదాలన్నీ అనర్థాలకే గదా! ఈలోకంలో మనం నిశ్చింతగా, దీవెన కరముగా బ్రతకటానికి దేవుడు కొన్ని సూత్రాలు ఏర్పరచాడు. మొదటిది – నీ సొంతము అనుకొనిన ప్రతిదానిలో దేవుని భాగము తీసి ఇవ్వు.

నీ ఆహారము ఆకలిగొనిన వానికి పెట్టుటయు, నీ రక్త సంబంధికి నీ ముఖము త్రిప్పకుండుటయు, దిక్కుమాలిన బీదలను నీ ఇంట చేర్చుకొనుటయు, వస్త్రహీనుడు నీ కంటబడి నపుడు వానికి వస్త్రము నిచ్చుటయు ఇదియే గదా నా కిష్టమైన ఉపవాసము అంటున్నాడు.

ఆలాగున నీవు చేసినయెడల నీ వెలుగు వేకువచుక్క వలె ఉదయించును. స్వస్థత నీకు శీఘ్రముగా లభించును. నీ నీతి నీ ముందర నడచును. యెహోవా మహిమ నీ సైన్యపు (కుటుంబము) వెనుకటి భాగమునకు కావలియుండును.

అప్పుడు నీవు పిలువగా యెహోవా ఉత్తరమిచ్చును. నీవు మొఱ్ఱపెట్టగా ఆయన నేనున్నాననును. ఇంతకంటే దేవుడు మానవులకు ఏమి వాగ్దానము చేయగలడు?

ఏ రోగము లేకుండా చేసి కుటుంబమునకు ఆయన కావలి కాచినప్పుడు నా కుటుంబముకాని, మరెవరి కుటుంబ మయినా బీదలుగా ఈ లోకములో జీవిస్తారా?

దేవుని నమ్ముకోవడం అంటే ఏమిటి? ఈ మాట లను నమ్మినివారు దేవుని నమ్మినట్లేనా? మన జీవన మంతయు దేవునిలో భద్రపరచబడినది అని నమ్మేవారే దేవుని నమ్మినవారు.

# విలియం కేరి - మహనీయ జీవితం 2

రచన – ఆంద్రూస్ దావల

ఆయన కష్టాల నివృత్తికి ఏకాంతమే విరుగుడు. మనం ఎలా ఉండాలో ఏకాంతం నేర్పుతుంది. మనం ఎలా ఉన్నామో సమాజం చెబుతుంది. ఆయనపడిన కష్టాలు మనల్ని ఆలోచింపజేస్తాయి గాని తన ఆలోచనల్ని క్రీస్తుచుట్టూ పరిభ్రమింపజేసే కేరికి అవి కష్టాలు కానే కావు.

కాని నాకు సమాధానం దొరకని సందేహమొకటుంది. సువార్త పరిచర్యరీత్యా ఈ లోకానికాయన ఉనికి ఎంతో అవసరముంది. వయసుతో మానసికపరిణితి సాధించినటువంటి వ్యక్తులకు వృద్ధాప్యం శాపం కానేకాదు. మరెందుకు దేవుడు కేరిని డెభ్భై ఒక్క ఏండ్ల వయస్సుకే తన వద్దకు పిలుచుకున్నాడు. తన బిడ్డ ప్రమాణికలు మించి కష్టపడడం దేవునికిష్టం లేకనా? కేరి అకాలమరణం నన్నెంతో క్షోభపెట్టింది. అలాగే కోట్లాది కేరి అభిమానులను!

1834 జూన్ 9 ఒక దుర్దినం. కేరి నిస్సత్తువగా మంచంపై కూర్చున్నాడు. చర్చిలో ఆయన యువతతో మాట్లాడవలసిన పనుంది. ముద్రణాలయంలో కొత్తగా వచ్చిన టైప్ ఫాంటులు చూడాలనుంది. గ్రంధాలయములో బైండింగ్ పని జరుగుతుంది. వెళ్ళి చూడాలనుంది. ఎక్కడికీ వెళ్ళే ఓపికలేదు. (ఆ దశలో ఆయన చనిపోవాలి. కాని నాకు మాత్రం కలం నడవలేదు. ఆయన చనిపోయాడని నేను వ్రాయలేను.) ఇంతలో మార్ష్‌మన్ వచ్చాడు. ఆయన పరిస్థితి ఆకళింపు చేసుకొని భార్య గ్రేస్ ఆయననే అంటిపెట్టుకునుంది. పలకరింపుగా కేరిని పిలిచి ఎవరొచ్చారో పోల్చుకున్నారా? అనడిగింది. ఆయన తలూపాడు. ఒక్కదేలేచి తాను స్వయంగా నాటి, పెంచి పోషించిన పూలతోట వైపు మెల్లమెల్లగా నడిచాడు. తమ దగ్గరకు వస్తున్న కేరిని గమనించి ఆహ్వానిస్తున్నట్టుగా పూలన్నీ ఆయనవైపు తిరిగి ఉత్సాహంగా ఊగుతున్నాయి. సిమెంటు బెంచీపైన కూలబడి చేతులతో వాటిని స్పృసించి ఒక్కమారు తోటంతా కలయజూచి లేచాడు.

(అంతవరకు వ్రాసి ఆ పైన పదిహేను రోజులపాటు నేను ఆ కాగితాల జోలికి వెళ్ళలేదు.) గదిలోకొచ్చాక మంచంపైన కూర్చుని తలగడ క్రిందున్న బెంగాలి బైబిలును గట్టిగా పట్టుకొని వణుకుతున్న చేతిని కళ్ళ దగ్గరకు తెచ్చుకున్నాడు. నీటిబుడగలు చిట్లిన శబ్దం నిశ్శబ్ధాన్ని ఛేదించలేకపోయింది. అంతవరకూ రివ్వుమంటున్న ఊపిరిని మధ్యలో వదిలేసి... నదీనాం సాగరోగతి..... ప్రభువు చేతులు చాచాడు. ఆకాశానికి చుక్కలెంత అందమో యేసయ్యకు కేరి మనసు అంత అందం.

**...ఆంద్రూస్ దావల**

---

# విలియం కేరి మహనీయ జీవితచరిత్ర

మెట్లెక్కి ఓడ పైభాగానికి చేరుకున్న డా॥ జాన్ థామస్‌కు శాంతించిన సముద్రంతోపాటు, వలయాకారంలో క్రమబద్ధంగా నిలిచి అందాలొలుకుతున్న ప్రకృతి సాక్షాత్కరించింది. పెనుతుఫాను సంకేతాలనుకున్న కారుమేఘాలు రంగువెలసి, విడదీసిన దూదిపింజల్లా దూరదూరాలకు సాగిపోతున్నాయి. ప్రళయాలు సృష్టించడమేగాని ప్రవహించడం చేతగాని సముద్రం, మావటివాని చేతిలో మాలిమైన మదపు టేనుగులా శక్తిహీనంగా దర్శినమిస్తూ ఉంది.

డా.థామస్‌కు విలియం కేరి జ్ఞప్తికొచ్చాడు. ఈ ఐదురోజులుగా ప్రకృతికి, విలియం కేరికి ఒక సామ్యముంది. ఇటు ప్రచండమైన గాలుల్తో ప్రకృతి తల్లిడిల్లుతుంటే, గదిలో విలియం కేరి జ్వరతీవ్రతతో సతమతమౌతున్నాడు. అలవాటు లేని సముద్ర ప్రయాణంతో కేరి ఐదురోజులుగా జ్వరానబడి మంచం పట్టాడు. నిన్నటినుండే వ్యాధి కొంచెం తగ్గుముఖం పట్టింది.

మెట్లు దిగి, ఓడ అడుగుభాగంలో ఉన్న కేరి గది తలుపుతట్టాడు థామస్. మొహమంతా చిరునవ్వులు చిందిస్తున్న చిన్నపాప తలుపుతీసి లోనికి రమ్మన్నట్టు సైగచేసింది. పాపను పలుకరిస్తున్న స్వరమెవరిదో గమనించిన కేరి – "గుడ్ ఈవినింగ్ జాన్! రండి!" అంటూ ప్రక్కమీదనే జరిగి

చెక్క గోడకు ఆనుకొని కూర్చున్నాడు. డా॥థామస్ దర్శనం ఆయనకు రిలీఫనిపించింది. "వేరీ గుడీవినింగ్ కేరి! ఎలాగు న్నావ్? నీవెలా తట్టుకున్నావోగాని మమ్మల్ని మాత్రం అదర గొట్టేశావ్!" డాక్టర్ థామస్ పలుకరింపే ఎదుటివాళ్ళకు రిలీఫ్. దగ్గరున్న కుర్చీ లాక్కుని కూర్చుంటూ, కేరి చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు. ఓ రెండు నిమిషాలు నాడి పరీక్షించి చెయ్యి వదిలేశాడు.

"దేవుని దయవలన పరవాలేదు జాన్! నీ పరామ ర్శల ధాటికి జ్వరం పారిపోయిందనుకోవాలి" కేరి చూపుల్లో కృతజ్ఞతాభావం. "డాక్టర్ పరామర్శ ఓ రొటీన్ అంతే. నీకు చికిత్స చేసింది నీ ప్రార్థనా బలం. మీకు తెలుసో లేదో కేరి! నీ ప్రార్థన అత్యంత శక్తివంతమయిన ఆయుధం. వింటుంటే నాకే ఒకొక్కప్పుడు వెన్నెముకలో వణుకు పుడుతుంది." వింటున్న కేరి ఇబ్బందిగా ముఖం పెట్టాడు. అది చూచిన డాక్టర్ "అది పొగడ్తకాదు కేరి. నీతో ఆ దేవునికేదో కీలకమైన పనిబడినట్టుంది. అందుకే నిన్ను బ్రతికించుకున్నాడు. సముద్ర జ్వరం ఇంత తీవ్రంగా వచ్చిన వాళ్ళెవ్వరూ నా అనుభవంలో బ్రతికి బట్టకట్టలేదు. ఐదు దినాల్లో తేరుకున్నావంటే అది దేవుని స్వార్థమే. ఆయన ఆంతర్యమేమిటో పసిగట్టగలిగితే అందులో నీ భవిష్యత్ కార్యక్రమం క్షుణ్ణంగా దర్శనమిస్తుంది" అంటూ డోరతి పలుకరింపుకు వెనక్కు తిరిగి, ఆమెకు అభివాదం చేశాడు.

అయిదు దినాల అంతరాయం తరువాత ఇవాళే ఆమె ముఖంలో ప్రశాంతతజాడలు కనిపించాయి. ఆమె చిరునవ్వు గదిలోని వాతావరణంలో మార్పుతెచ్చింది. కాఫీ కప్పును డా॥ థామస్ చేతికందిస్తూ, "ఇవాళ్ళన్నా కాస్తంత ఎంగిలిపడమని మీరైనా చెప్పండి అన్నయ్యా! మా వేడుకోలు ఆయన బొత్తిగా లక్ష్యపెట్టడంలేదు" అంది. "తినగూడదని నేనెప్పుడూ చెప్పలేదమ్మ! పైగా పరగడుపుతో మందులు వేసుకోగూడదు కూడా" అంటూ కేరి వైపు తిరిగి "ఏమయ్యా! నేనిచ్చే మందులకు లంకణాలు అవసరమని చెప్పానా? భోజనం సహించకుంటే గంజి రూపంలోనైనా ఏదో ఒకతిండి లోపలకు పోవాలి కదా!" డా॥ థామస్ మాటలకు డోరతి అడ్డొస్తూ, "మీరు గంజిదాకా వెళ్ళారు. మందులైనా క్రమంగా వేసుకుంటున్నాడా? అందులోనూ, రాయితీలు, మినహా యింపులూను. ఈ వ్యాధి మానవులు తయారుచేసిన మందుల్తో తగ్గేదికాదంటాడు. కాదు గూడదంటే చవకలో నాసిరకం మందులు దొరుకుతాయేమో కొనుక్కోని రా అంటాడు" డోరతి ముఖంలో విసుగు. డాక్టర్ థామస్ వాలకంలో ఓ రకమైన నిర్లిప్తత.

"బాగుంది కేరి నీ ధోరణి. డాక్టరిచ్చిన మందుల చీటి పట్టించుకోకుంటే ఆయన ట్రీట్‌మెంటునే నిర్లక్ష్యం చేసినట్టు కాదా? మందులు కొనడానికేమయింది? ముంచు కొచ్చిన వ్యాధేమైనా సామాన్యమైందా?" థామస్ మాటలు విన్న కేరి నిట్టూరుస్తూ....

"నిజమే థామస్! నన్నావరించింది సామాన్య మయింది కాదని ఒప్పుకుంటాను. మీ పరామర్శతో, నా ప్రార్థనలతో నయమయ్యే జబ్బుకు అనవసరంగా డబ్బు లెందుకు తగలెయ్యాలని నా ఉద్దేశ్యం. అంతగా దుబారా చేయడానికైనా మన దగ్గర డబ్బులెక్కడున్నాయి? ముందు న్నది పరదేశంలో మనుగడ. తీరంలో కాలుపెట్టినప్పటి నుండి అనుక్షణమూ డబ్బుల్తో పనేగా! కలకత్తా చేరుకు న్నప్పటి నుండి ఎక్కడుండాలి? ఏమితినాలి? ఎలా తిరగాలి? అంతా ఖర్చుతో కూడిన బ్రతుకేగా! చేతిలో ఉన్న డబ్బు కాస్తా, ప్రయాణంలోనే నిండుకుంటే పరదేశంలో మనల్ని ఆదుకునేదెవరు? ఎవర్నడిగితే ఎవరిస్తారు? ఈ తెల్ల చర్మంతో భిక్షమెత్తుకోలేం కదా?" ఇంకా ఏమేమో చెప్పాలని ఆవేశపడు తుంటే డా॥ థామస్ ఆపమని సైగచేస్తూ "నిజమే కేరి! నీ ఆలోచనల్ని ఎవరూ అపార్థం చేసుకోవడం లేదు. ఇప్పటి వరకూ జరిగినవన్నీ అంచనాల ప్రకారమే సజావుగానే జరిగాయి కదా! నీవింతటి సాహసానికొడిగట్టింది దేవునిపైన భారం మోపేగదా! తలపెట్టింది మన పనికాదు. దేవునిపని. సహాయపడమని, సానుకూలంగా ఆదుకోమని అర్థించడమే మనపని. ఆచరణయోగ్యం కల్పించేభారం ఆయనదే అంటూ నచ్చజెప్పడానికి ప్రయత్నిస్తున్న థామస్ మాటలకడ్డొస్తూ "కాదనడం లేదు జాన్! ఈ జీవితం ఆయనదే. కాని జీవించడమనేది మన పూచీకదా! మన ప్రయత్నం మనం చేయడం మానివేసి గాలిలోపెట్టిన దీపాన్ని ఆపకుండా చూడమని ఆ సర్వోన్నతున్ని ప్రార్థించడం వెఱ్ఱితనం కాదా? ప్రయత్నం మన కర్తవ్యం. ఫలితం ఆయన దయాభిక్ష. చేదోడు వాదోడుగా ఉండమని దేవుణ్ణి అనుక్షణమూ అర్థిస్తూనే ఉన్నాను. మనగమ్యంలో మానవ సహాయ సహకారాలంటూ మనకు లభ్యమవుతాయనే నమ్మకం నాకులేదు.

**(సశేషం)**

# ఇండియా దేశములో యేసుప్రభువు దర్శనం

- గుండాబత్తిని

**శాలివాహనునికి కలిగిన దర్శనము :**

శకదేశపు రాజైన శాలివాహనుడు హిమాలయ పర్వతముపైకి ఎక్కి హూణుదేశము మధ్యలోనున్న పర్వతము మీద ఒక సుందరమూర్తిని చూశారు. ఆ సుందరమూర్తి దేహము తెల్లగాను, ఆయన ధరించిన వస్త్రములు తెల్లవిగాను ఉన్నవి. ఆయనను చూడగానే రాజు సంతోషభరితుడై ఆ సుందరమూర్తితో – తమరు ఎవరు? అని అడిగారు. అప్పుడా సుందరమూర్తి శకరాజుతో ఇట్లన్నారు **"నేను దేవుని కుమారుడను. కన్యక గర్భములో జన్మించాను. నేను పాపులకు నీతిని బోధించుటకు వచ్చినవాడను మరియు సత్యవ్రతము నందు ఉండువాడను... నిత్యుడు, పరిశుద్ధుడు, దయామయుడగు దేవుడు నా హృదయములో ఉంటారు. ఈ విధముగా నా పేరు యేసుక్రీస్తుగా ప్రతిష్టించబడినది."**

భవిష్యపురాణం, ప్రతిసర్గపర్వం, తృతీయఖండం 321వ పేజి (హిందీ)

**శ్రీరామకృష్ణ పరమహంసకు కలిగిన దర్శనం :**

ఒకరోజు చీకటిపడ్డాక శ్రీరామకృష్ణులు పంచవటి గుండా నడిచిపోతూ ఉన్నప్పుడు ఒక సుందరరూపియైన అద్భుత దైవమానవుడు తదేకదృష్టితో ఆయనను చూస్తూ, ఆయనవైపు రాసాగారు... శ్రీ రామకృష్ణులు ఆ సుందరమూర్తి ముఖారవిందముపై తొణికిసలాడే అద్భుత దివ్యభావ ప్రకటనంగాంచి – ఇతడెవరా? అని ఆశ్చర్యపోయారు. ఆ దివ్యమూర్తి దగ్గరకు రాగానే – శ్రీ రామకృష్ణుల హృద యాంతరాళమునుండి – (అంతర్వాణి ఈ క్రింది విధముగా పలికినది) **"యేసుక్రీస్తు పరమయోగి. దేవుని ప్రియ కుమారుడు, దేవునితో సమానుడు, దుఃఖయాతనల నుండి మానవులను విమోచించుటకు అనంత శ్రమలుపొంది, తన హృదయరక్తమును సమర్పించినవాడు"** అనే పలుకులు వెలువడ్డాయి. అంతర్వాణి అలా పలుకుతూ ఉన్న సమయ ములో దైవమానవుడైన యేసు – శ్రీ రామకృష్ణులను ఆలింగనం చేసుకొని ఆయన దేహములో విలీనమైపోయారు. ఆ విధంగా శ్రీరామకృష్ణులు యేసు దర్శనం పొంది, క్రీస్తు నరావతారియైన దేవుడు అనే విషయంలో చిన్న సందేహం కూడా లేనివారైనారు.

శ్రీరామకృష్ణ పరమహంస జీవితచరిత్ర, మొదటి భాగము, 339వ పేజి (ఇంగ్లీషు)

**శ్రీ వివేకానందస్వామి జ్ఞానదర్శనం :**

బ్రహ్మానికి (పరమదేవునికి) ప్రత్యేక రూపమైన క్రీస్తు(ఇలాంటి వ్యక్తిని) తెలుసుకోబడుచున్నాడు, తెలుసుకో శక్యమైయున్నాను. బ్రహ్మాన్ని (పరమదేవుని) తెలుసుకోలేము. పరమతండ్రిని మనము తెలుసుకోజాలము. పరమపుత్రుణ్ణి మాత్రమే తెలుసుకోగలము. మానవ రూపములోనే, క్రీస్తు మూలంగా మాత్రమే, బ్రహ్మాన్ని (పరమదేవుని) చూడగలం.

ప్రబోధ రత్నాకరం 1వ పేజి

**శ్రీ వివేకానంద స్వామి విశ్వాసం :**

"నేను కూడా పాలస్తీనాలో క్రీస్తుతో కలిసి జీవించి ఉంటే ఆయన పాదాలను కన్నీటితో కాదు, నా హృదయ రుధిరంతో కడిగి ఉండేవాణ్ణి"

స్వామి వివేకానంద జీవిత చరిత్ర – రెండవ భాగము పేజి 17

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉపదేశం :**

....విశ్వమానవాళిని పాపవిముక్తులను చేయుటకు జీసెస్ సిలువపై తన ప్రాణాలను వదిలి త్యాగమూర్తిగా వెలుగొందెను...

9వ తరగతి సాంఘిక శాస్త్రం 111వపేజి, క్రైస్తవ మతం

**యేసుప్రభువు** దేవుని కుమారుడని, దేవునితో సమానుడని, దేవుడు క్రీస్తులో నివసిస్తారని, మానవులను దుఃఖయాతనల నుండి విడిపించుటకు ప్రాణత్యాగం చేసిన దివ్యపురుషుడని, మానవుడుగా అవతరించిన దేవుడని, మన దేశమందలి దర్శనాల ద్వారా తెలియబడుచుండగా...

**వేదవాఙ్మయములో** నిగూఢంగా నిక్షిప్తమైయున్న యేసుప్రభువు దర్శనము – మనము తెలుసుకోలేకపోయి

నందున – యేసుక్రీస్తు విదేశీ దేవుడనియు, ఆయన సువార్త అన్యమత ప్రచారమనియు, ఆయనయందలి విశ్వాసం మత మార్పిడి అనియు భావించుటకు ఆస్కారము కలిగినది. అందుచేత ఎంతోమంది యేసుప్రభువుపట్ల వ్యతిరేక భావము పెంచుకున్నారు.

**శ్రీ కె.ఆర్. నారాయణన్** గారు తిరువనంతపురం యూనివర్సిటీలో యం.ఎ. ప్రథమస్థానంలో నిలిచారు. ఆయనకు లెక్చరర్ ఉద్యోగం ఇవ్వవలసియుండగా, ఆయన దళితుడైనందున ఆయనకు లెక్చరర్ ఉద్యోగం ఇయ్యలేదు. అందుకు నిరసనగా ఆయన వారిచ్చే యం.ఎ. పట్టాను తీసుకోకుండా తృణీకరించారు.

**ఈ సంగతులు** జరిగిన 50 సంవత్సరాల తర్వాత, శ్రీ కె.ఆర్.నారాయణన్‌గారు ఉపరాష్ట్రపతి హోదాలో అదే విశ్వవిద్యాలయం సెనేట్‌హాల్‌లో ఉపన్యసించడానికి వెళ్ళినపుడు అప్పటి అధికారులు ఆనాటి తన యం.ఎ. సర్టిఫికేట్‌ను తీసుకోమని ప్రాధేయపడి ప్రార్థించారు.

**శ్రీ కె.ఆర్.నారాయణన్** గారు ఓ రోజు దేశానికి ఉపరాష్ట్రపతి అవుతారని యూనివర్సిటీ అధికారులకు తెలిసియుంటే ఆయన దళితుడని అవమానపరచి యుండేవారు కాదుకదా!

**మన దేశంలో** యేసుప్రభువు పరిస్థితికూడా ఇలాగే ఉంది. ఆయన లోకరక్షకుడుగా వచ్చి, మానవుల పాప ప్రాయశ్చిత్తం కోసం సిలువలో తన ప్రాణమును బలిదానం చేసినను, ఆయనను విదేశీయుడనే భావనతో చూస్తున్నారు.

**యేసుప్రభువు** విదేశీదేవుడు కాదనియు, ఆయనను గూర్చిన సందేశం అన్యమత ప్రచారం కాదనియు, ఆయనను విశ్వసించుట మతమార్పిడి కాదనియు – నాకు తెలిసిన ఈసత్యాన్ని నా దేశప్రజలకు తెలియజేయాలన్న సద్భావంతో మీ ముందుంచుతున్నాను.

**మార్గము చూపించగల మహనీయుడు**

**మార్గాన్వేషణ**

కో అద్ధా వేద క ఇహ ప్రవోచద్ దేవాం
అచ్ఛా పథ్యా ఉ కా సమేతి ।
దహక్ష ఏషా మవమా పదాంసి పరేషు
యా గు హ్యేషు వ్రతేషు ॥

సత్యమనగానేమో ఎవరికి తెలియును?
ఇచ్చట ఎవరు దానిని వివరించగలరు?
దేవుని నివాసమునకు సరైన మార్గము ఏది?
స్వర్గలోకమునకు దిగువనున్న స్థానములను చూడగలుగుచున్నాము. అవి కూడ చాల ఉన్నతముగాను, రహస్యముగాను ఉన్నవి.

ఋగ్వేదం 3:54:5

అక్షేత్రవిత్ క్షేవిదం హ్యప్రాట్
సప్రైతి క్షేత్ర విదాను శిష్టః ।
ఏతద్వై భద్రమను శాసనస్యోత
స్రుతిం విన్దత్యజసీనామ్ ॥

మార్గము తెలియనివాడు, మార్గము తెలిసినవానిని అడిగి తెలుసుకుంటాడు. తెలిసిన వానిదగ్గర మార్గమును గూర్చి వివరంగా తెలుసుకొని, గమ్యము చేరుకుంటాడు. ఇదే నిజముగా క్షేమకరమైన విధానము. ఈ విధముగా మార్గము తెలుసుకున్నవాడు, సరైన మార్గములో ముందుకు సాగిపోగలడు.

ఋగ్వేదము 10:32:7

**మార్గదర్శి**

యేసు: నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు.

యోహాను 14:6

నేనే ద్వారమును, నా ద్వారా ఎవడైన లోపల ప్రవేశించిన యెడల వాడు రక్షింపబడినవాడై, లోపలికి పోవుచు బయటికి వచ్చుచు మేత మేయుచునుండును. దొంగ దొంగతనమును, హత్యను, నాశనమును, చేయుటకు వచ్చును గాని మరి దేనికిని రాడు; గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

యోహాను 10:9,10

అప్పుడు యేసు ఈలాగున చెప్పెను – మీరు క్రిందివారు, నేను పైనుండువాడను; మీరు ఈ లోక

**తరువాయిభాగం 23వ పేజీలో**

# ఫాదర్ హయ్యర్ (1793 - 1873)

**(ఆంధ్రలో సేవ 1842 - 1871)**

ముఖవర్చస్సు తేజోవంతముగా నుండుట ఒక ప్రత్యేకమైన దీవెనయని మోరిస్‌గారు హయ్యరును శ్లాఘించినారు. మోరిన్‌గారి వద్ద సెలవు తీసుకొని బాల్టిమోర్‌లోని స్నేహితులను, బంధువులను పరామర్శించినాడు. తన కుమార్తె హెన్రిటా భర్త స్నైడర్ ఎంతకాలమైనను భార్య దగ్గరకు రాకపోవుటచే ఆమె స్టేయర్ అను ఒక గౌరవనీయుని వివాహము చేసుకొనుటకు ఏర్పాటు చేసుకొన్నది. తండ్రి హయ్యరునకది ఇష్టము లేకపోయినను, ఆమె నిర్ణయాన్ని కాదనలేక పోయినాడు. శోధనలో పడుటకంటె వివాహము చేసుకొనుట మంచిది కదా! వివాహమైన తరువాత హెన్రిటా సోమర్ సెట్‌లో హయ్యరు కట్టించిన 'నీలిగృగము' నుండి వెళ్ళిపోయినది. తరువాత ఆ గృహము పూర్తిగా పాడై పోయినది. కనుక దానిని ఒక న్యాయవాదికి అతి చౌకగా అమ్మివేయుట జరిగినది. ఇంతలో స్నైడర్ బ్రతికే ఉన్నాడనియు, క్షయరోగపీడితుడై చావ సిద్ధముగా నున్నాడను వార్త విని హయ్యరు కంబర్లాండు వెళ్ళి ఆయనను చివరి ఘడియలలో పరామర్శించినాడు. మరుసటిరోజున అతడు చనిపోయినాడు. హయ్యరు మాత్రము తన ఔదార్యాన్ని చూపించినాడు. ఈ సంఘటనలన్ని చూచిన తర్వాత సోమర్ సెట్‌లోని తన నీలిగృహమందుండుటకు అతడు ఇష్టపడలేదు.

తాను ఆరోగ్యముగా ఉన్నప్పుడే తనకున్న ఆస్థిని బిడ్డలకు వీలునామా వ్రాయుట మంచిదని తలంచినాడు. సోమర్ సెట్ నుండి బేకర్స్‌విల్ పట్టణమునకు వెళ్ళినాడు. ప్రార్థన పూర్వకముగా ఆలోచించినాడు. ఇద్దరు స్నేహితులను సాక్ష్యులుగా సంతకము చేయుటకు ఏర్పాటు చేసుకొనినాడు. పెద్ద కుమార్తె సోఫియాకు 1000డాలర్లు, మనుమరాండ్రు ఆన్‌కు 500, సిడ్నీకి 500, థియోఫిలాస్ తన అప్పులు తీర్చుకొనుటకు 400, మనుమళ్ళకు 1000డాలర్లు వ్రాశాడు. వారు లూథరన్ సంఘములో ఉంటూ, సారాయి, పొగాకు త్రాగకుండా ఉంటేనే ఈ డబ్బు వారికి చెందుతుందనే షరతు విధించినాడు. వీలునామా ద్వారా కూడ వారి ప్రవర్తనను పరిగణనలోనికి తీసుకొనినాడు. సంఘములను మరువలేదు. సోమర్ సెట్ సంఘమునకు 1000, ఫిలదెల్ఫియా సెమినరీకి 1000, విదేశ మిషనులకు 1000, అనాధ శరణాలయమునకు 500, రాజమండ్రిలోని పరి.పౌలు దేవాలయ నిర్మాణమునకు 200 డాలర్ల చొప్పున విరాళములు వ్రాశాడు. ఫ్రిడెన్స్‌లో తన సమాధి నిర్మాణము కొరకు 500 డాలర్లు. ఈ విధముగా తన దగ్గరనున్న సొమ్మును వీలునామా వ్రాసి జూలై 24, 1872న సంతకము చేసాడు. తన ఇద్దరు స్నేహితులు తండ్రి కుమారులైన హెన్రీ, ష్కెల్గస్‌లచేత సాక్షి సంతకములు చేయించినాడు. ఎంత గొప్ప ఆలోచన!

కుమార్తె హెన్రిటా మీద హయ్యరుకు అమితమైన ప్రేమ కనుక సోమర్ సెట్‌కు వీడ్కోలు చెప్పి ఫ్రాస్ట్ బర్గ్ వెళ్ళి ఆమెను, మనుమరాండ్రను పరామర్శించినాడు. అది ఆయనకు ఎంతో ఆనందమును కలిగించినది. ఆ పట్టణపు సంఘస్తులు ఆయనను తమ దేవాలయములో పాస్టరుగా పనిచేయమని కోరినారు. ఆయన దానికి సమ్మతించలేదు. అక్కడ నుండి ఫిలదెల్ఫియా వెళ్ళినాడు. పరి. సీమోను దేవాలయములో గొప్ప ఉజ్జీవముతో కూడిన సంచలనాత్మకమైన ప్రసంగము చేశాడు. జర్మనీ నుండి అమెరికా తిరిగి వచ్చినప్పుడు సరిగా ఇదే సీయోను దేవాలయములో (1862) తన మొదటి ప్రసంగమును చేసి సంఘస్తులను ఉర్రూతలూగించినాడు. 20 సంవత్సరముల క్రితము కంటె హయ్యరు ఇప్పుడు చక్కగా బోధించినాడు అని ఆ సంఘ పాస్టరు రెవ.డా.మేన్ హయ్యరును శ్లాఘించినారు. పెన్సిల్వేనియా సెమినరీ వారు ముగ్ధులై (అక్టోబరు, 1872). హయ్యరును తన వేదాంతకళాశాలలో ఆచార్యునిగ ఎన్నుకొని వార్డను బాధ్యతలను కూడా అప్పగించినారు. వేదాంత కళాశాలలో పాస్టరల్‌థియాలజీని, జర్మన్‌భాషను బోధించినాడు.

కథలతోను, హాస్యముతోను పాఠ్యాంశములను చక్కగా బోధించుటచే విద్యార్థులను ఆకట్టుకొనినాడు. సెమినరీలో ఉన్నప్పుడు తన స్నేహితులను తరచు పరామర్శిస్తుండేవాడు. ఒకవైపు కళాశాలలో బోధ, మరియొక వైపు మిత్రులను, బంధువులను దర్శించుటకు తెంపులేని ప్రయాణములు చేయుటవల్ల కాలేయపు వ్యాధికి గురయైనాడు. విద్యార్థులు ఆయనకెంతో సేవచేశారు. పడకమీదనున్నను

జర్మనీలోని హెల్మ్‌స్టేడ్, సోమర్‌సెట్, అమెరికాలోని ఫిలదెల్ఫియా, ఇండియా (ఆంధ్ర)లోని గుంటూరు, రాజమండ్రి, పల్నాడు, గురజాల మొదలగు ప్రాంతములలో ఆయన చేసిన సేవను గుర్తుచేసుకొనేవాడు.

## 11. మహిమప్రవేశము (1873)

'జాతస్యమరణం ధృవం' అనునానుడి హయ్యరు గారికి కూడ తప్పలేదు. ఫిలదెల్ఫియా వేదాంత కళాశాలలో వయస్సుకు మించి శ్రమించినాడు. ఆచార్యునిగా బోధించుట తో పాటు, హాస్టలువార్డనుగా పనిచేయుట తన వయస్సుకు మించిన భారము. దీనికితోడు అలుపెరుగని ప్రయాణాలు, వేళకు సరిగా భోజనము చేయకపోవుట, తగినంత విశ్రాంతి తీసుకొనకపోవుట వలన చివరకు ఆయన ఆరోగ్యము దెబ్బ తినినది. కాలేయపు వ్యాధికి గురియైనాడు. ఎంతో బాధపడు తున్నా వైద్య చికిత్సకు ససేమిరా అంగీకరించలేదు. అట్టి దయనీయ స్థితిలో విద్యార్థులు వచ్చి తమ గురువుగారికి రాత్రనక, పగలనక ఎంతో సేవచేశారు.

పరలోకపు తండ్రి పిలుపునందుకొని నవంబరు 7, 1873న రాత్రివేళ ప్రశాంతంగా పరుండి పరలోకపు మహిమలో ప్రవేశించాడు మన హయ్యరుగారు. అప్పటికి ఆయన వయస్సు 80 సంవత్సరాల 3 నెలల 20 రోజులు. మా ఆయుష్కాలము డెబ్బది సంవత్సరములు. అధిక బలమున్నయెడల ఎనుబది సంవత్సరములగును. అయినను వాటి వైభవము ఆయాసమే దుఃఖమే. అది త్వరగా గతించును మేము ఎగిరిపోదుము (కీర్తన 90:10). అవును. ఆయన చివరిదినములు ఆయాసముతోను, దుఃఖముతోను గడిచినవి. అట్టి సమయములో కూడ ఫిలదెల్ఫియాలోని వేదాంతసెమినరీని, రాజమండ్రి మిషనును తలపోసు కొనినాడు. తన సహచరులతో శాంతియుతముగా జీవించిన ఎనుబది సంవత్సరములలో వారికి పాదిరిగా అరువది సంవత్సరములు సేవచేశాడు.

గురువుగారి మరణవార్త విని విద్యార్థులు పెద్ద పెట్టున విలపించినారు. ఆయనమీద వారికి సహజముగా నున్న గౌరవము, అభిమానమును బట్టి ఆయనను 'తండ్రీ' అని సంబోధించి, బోరున ఏడ్చినారు. సెమినరి వారందరు ఈ విషాద వార్తను జీర్ణించుకొనలేకపోయారు. అది సెమినరీకి తీరనిలోటు. సెమినరీ భవనములో భూస్థాపన, ఆరాధన జరిగిన తరువాత సోమర్ సెట్ పేరిష్‌లోని ఫ్రీడెన్స్ పట్టణము లోని సమాధుల దొడ్డి (సిమెట్రీ)లో తన భార్య సమాధి ప్రక్కనే ఆయనను సమాధి చేశారు. ఆయన సమాధిచుట్టు ఇనుప కంచె వేశారు. నేటికిని అది అలాగే ఉన్నది. సమాధిపై వ్రాయుటకు ఆయనే సిద్ధము చేసుకొని వ్రాసుకొన్న ఈ మాటలు చెక్కబడినవి.

'విశ్వాసము చేత నీతిమంతుడుగా తీర్చబడి కృపచేత రక్షింపబడెను.'

'రిజర్‌గామ్'

రెండు తరములకు పైగా అమెరికాలోని లూథరన్ సంఘములో హయ్యరు ఉన్నతమైన, ప్రసిద్ధికెక్కిన వ్యక్తి. ఫిలదెల్ఫియా సెమినరీలో కొన్నిదినములు మాత్రమే పని చేసినా విద్యార్థులతోను, సహోధ్యాపకులలోను చెరిగిపోని ముద్రవేసినాడు. పండిన వయస్సు యొక్క చివరి దినములలో కూడా సువార్తను ప్రచురించుటలో ఎంతో ఆసక్తి, ఉత్సాహము కలవాడు హయ్యరుగారు. ఆయన జ్ఞాపకార్థము 'ఫాదర్ హయ్యర్ మిషనరీ సొసైటి'ని స్థాపించినారు. కార్ల్‌సన్, ఆర్ట్‌మెన్, డిఏట్రిచ్ అను ముగ్గురు విద్యార్థులు గురువుగారి మార్గమునెన్నుకొని విదేశములకు మిషనరీలుగా వెళ్ళినారు. మోషే, ఏలియాలు మృతినొందియు మాట్లాడిరి – అంటే (లూకా 9:30) ఇదియేనేమో అని చెప్పవచ్చును. వారు మాత్రమే కాదు, ఆయనకు అట్టి ఆత్మీయపుత్రులు (శిష్యులు) ఎందరోకలరు. విశ్వాసము, ప్రేమ, నమ్రతలతోపాటు అకుంఠిత కార్యదీక్ష, వాక్చాతుర్యము, హాస్యము మొదలగు సులక్షణములతో తన పనిని చక్కగా కొనసాగించాడు. ఆయన సేవా ఫలితముగ అమెరికాలోని పాస్టర్ల సంఖ్య 120 నుండి 2,200లకు పెరిగినది. తన సొంత సంపాదనతో చాలా దేవాలయములు కట్టించినాడు. ముఖ్యముగా సండేస్కూళ్ళను విరివిగా స్థాపించినాడు. బహుముఖ ప్రజ్ఞాశాలియైన హయ్యరు పాస్టరు (గురవు), బోధకుడు, వైద్యుడు, మార్గదర్శి, ఋత్విక్కుడు కూడా!

**(సశేషం)**

8

# లోకంతీరు

దేవుడు మనిషికి ఇచ్చే ప్రాధాన్యతని మనిషి గుర్తించకుండా తన పూర్తి జీవితాన్ని తానే నడిపించుకోవాలనే అపోహతో దేవునికి తన జీవితంమీద ఏ మాత్రం అజమాయిషి ఇవ్వడంలేదు. **'నేను'** అనుకొనే స్థాయి వచ్చినప్పటి నుండి తనకు కావలసినవన్నీ సమకూర్చుకునే పనిలో నిమగ్నమై పోయి, తన జీవితాన్ని భారంగా నడిపించుకుంటు దేవుడు మనిషికి ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్నాడు. దేవునికి ఏ మాత్రం విలువ ఇవ్వకుండా, తోటి మనుష్యులకు ఎక్కువ విలువ ఇస్తూ, ఆ మనుష్యుల ద్వారా మెప్పుపొందాలనే తాపత్రయంతో దేవున్ని పట్టించుకోవడం లేదు. ఈ లోకంలో తనకు ఒక స్థాయి సంపాదించుకోవడానికి మనిషి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నాడు. ఇతరులు తనను గౌరవించాలని, తనకు ఎంతో విలువ ఇవ్వాలని, ఈ లోకంలో తనకంటూ ఒక గుర్తింపురావాలని పడరాని పాట్లు పడుతూ దేవుని ప్రేమకు దూరమవుతున్నాడు. దేవునికంటే మనుష్యులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడంవలన దేవుడు తనకిచ్చిన ప్రాధాన్యతను తనకు తానుగా తగ్గించుకుంటున్నాడు. ఇతరులకంటే తాను ఏ మాత్రం తక్కువగా ఉండకూడదు అన్న భావంతో తగ్గింపు గుణమును తృణీకరించి దేవునికి దూరమవుతున్నాడు.

దేవుడు ఆదాము, హవ్వలకు తినడానికి ఆహారము తప్ప ఇంకేమి ఇవ్వలేదు. వారు దేవుని ఆజ్ఞను అతిక్రమించి పాపము చేసి దేవునికి దూరమై, ఏదేను తోటలో ఉండే అర్హత కోల్పోయినప్పుడు దేవుడు వారికి వస్త్రములను ధరింపజేశాడు. మత్తయి సువార్త 6:25లో దేవుడు ఆహారము గూర్చి, వస్త్రములను గూర్చి ప్రస్తావిస్తూ వాటి గురించి చింతించవద్దు అని చెప్పాడు. అయితే నేటికాలంలో మనుష్యులు దేనిగురించి చింతిస్తున్నారు? గొప్పవారు కావడానికి, తమ స్థాయి పెంచుకోవడానికి చింతిస్తున్నారు. **'నేను'** అనుకొనేస్థాయి వచ్చినతర్వాత మనిషి అన్వేషణ అంతా తన స్థాయి పెంచు కోవడానికే. స్థాయి పెరగటం అంటే తన పొరుగు వారికంటే ఉన్నతస్థితిలో ఉండాలనుకోవడం. తన చుట్టూ నివసించే వారి జీవనశైలికంటే తన జీవనశైలి ప్రత్యేకంగా ఉండాలని కోరుకోవడం. అందుకు తగ్గ ప్రణాళికలు రూపొందించుకొని దేవుడు తనకు అనుగ్రహించిన ఆరోగ్యాన్ని, తెలివితేటలను వాటికోసం ధారపోసి తన జీవితాన్ని ముగించుకుంటాడు. ఈ లోకంలో తనకు ఏమి అవసరమో తనకు తానే నిర్ణయించు కుంటాడు. ఆహారము కంటే ప్రాణమును, వస్త్రము కంటే దేహమును గొప్పవి కావా? అని దేవుడు అంటుంటే, దేవుడు అనుగ్రహించిన తన ప్రాణాన్ని, దేహాన్ని సైతం లెక్క చెయ్యకుండా ఈ లోకాన్ని మెప్పించడానికి వాటిని పణంగా పెడుతున్నాడు.

ఈ లోకంలో మనిషి పుట్టిన తర్వాత చనిపోయే వరకు జీవించాలంటే మనిషికి అవసరమైనది ఆహారము ఒక్కటే! ఆకలితో ఉన్నప్పుడు మనిషి ఆహారము గురించి తప్ప ఇక వేరే ఏమీ ఆలోచించడు. ఆకలే లేకపోతే మనిషికి ఆహారముతో పనిలేదు. అలాంటి ఆకలిని దేవుడు కలుగ జేసింది మనిషిని పరీక్షించడానికే! "ఆహారము వలననే గాక యెహోవా సెలవిచ్చిన ప్రతిమాట వలన నరులు బ్రదుకుదురని నీకు తెలియజేయుటకు ఆయన నిన్ను అణచి, నీకు ఆకలి కలుగజేసి...." (ద్వితీయో. 8:3). అంటే మనిషి ఆకలిగా వున్నప్పుడు ఆహారము వలన మాత్రమేకాక దేవుడు సెలవిచ్చిన ప్రతి మాటవలన మనుష్యులు బ్రతుకుతారు అని ఆహారానికి ప్రత్యామ్నాయం చూపించాడు. ఆకాశపక్షులను చూడుడి అవి విత్తవు, కోయవు, కొట్లలో కూర్చుకొనవు. అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు, మీరు వాటికంటే బహు శ్రేష్ఠులుకారా? (మత్తయి 6:26) అని దేవుడు చెప్తుంటే. దానిని ఎవరూ అంగీకరించటం లేదు. దేవుడు తన స్వరూపములో తన పోలికచొప్పున, తన స్వహస్తాలతో సృజించుకున్న మనిషికి మరి నిశ్చయముగా ఆహారమును, వస్త్రములను, తల దాచుకొనుటకు గూడును అనుగ్రహిస్తాడు కదా! వీటి కోసమేగా మనిషి ప్రయాసంతా.

మనిషి జీవించడానికి అవసరమైన వాటిని దేవుడు అనుగ్రహిస్తాడు, మరి మనిషి ఎందుకని దేవునికి దూరమవు తున్నాడు? ఎందుకంటే మనిషి తను జీవించటానికి తన ప్రాణమునకు, దేహమునకు అవసరం లేనివాటిని కోరు కోవడం వలన. అంటే ఈ లోకంలో తనస్థాయిని పెంచి, ఇతరులముందు తనను గొప్పవాడిగా చూపించే విలాస వంతమైన జీవితం కోరుకోవడం వలన మనిషి దేవునికి దూరమవుతున్నాడు.

# మీరు బైబిలంతా చదివేశారా?

**ప్రియ క్రైస్తవులారా!**

మీ జీవితకాలంలో ఒక్కసారన్నా మీరు బైబిల్ మొత్తం చదివారా? లేనిచో, ప్రభువైన యేసుక్రీస్తు రెండవ రాకడకు ముందే బైబిలు చదవడం పూర్తిచేయండి. పరిశుద్ధ గ్రంథము నేడు మనకు అందుబాటులో మన ఇంట్లోనే ఉంటుంది. అయినా బైబిల్ చదవడానికి మనం ఆసక్తి చూపడంలేదు. సాతాను కుతంత్రాలకు లోనై, వినోద కార్యక్రమాలకు ఇచ్చే ప్రాముఖ్యత, టి.వి.లో సినిమాలు, సీరియల్స్ చూడటానికి చూపించే ఆసక్తి మన జీవితాలను మార్చివేసే జీవగ్రంధానికి ఇవ్వడంలేదు. రాబోవు రోజులలో దేవుని వాక్యము దొరకని కాలము వచ్చుచున్నది. అప్పుడు దేవుని వాక్యమును వెదకినా దొరకదు.

బైబిలు చదవటం పూర్తి చేయడానికి 72గంటలు (మూడురోజులు) పడుతుంది. ప్రతిరోజు మూడు అధ్యాయాలు చదివితే ఒక సంవత్సరం పడుతుంది. దేవునికోసం ఆ మాత్రం సమయం కేటాయించలేరా? అనారోగ్యంతో ఉన్నప్పుడో, కష్టకాలంలోనో బైబిలు చదవటం కాదు. ప్రతిరోజు బైబిలు చదవడం అలవాటు చేసుకోవాలి. (ద్వితి. 11:18 – 20). బైబిలు చదవడం బోరుకొడుతుందని, అర్థం కావడంలేదని, మర్చిపోతున్నామని అనేకమైన కరాణాలు చెప్పడం అర్థ రహితం.

బైబిలు మొత్తం చదవాలని మనస్ఫూర్తిగా అనుకుంటే దేవుడు తప్పక సహాయం చేస్తాడు. "ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనుకూల సమయము, ఇదిగో ఇదే రక్షణ దినము" (2కొరింథి 6:2) బైబిలు మొత్తం చదవడం ఒక సవాలుగా తీసుకొని నేడే చదవటం ప్రారంభించండి. మీరు ప్రతిరోజు బైబిలు చదవడానికి గుర్తు చేయాలంటే <B R R> అని మీ మొబైల్ నెంబరు, పేరు, ఊరు, వయస్సు 9959949984కి మెసేజ్ పంపించండి. ప్రతిరోజు మూడుసార్లు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, మీకు గుర్తుచేస్తాము. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకొని బైబిలు చదవడం పూర్తిచేసి దేవుని ఆశీర్వాదాలు పొందండి.

**దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులు గల ఎటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్ళను మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది. హెబ్రీ 4:12**


సకల జనములకు సువార్త ముందుగా ప్రకటింపబడవలెను. **మార్కు 3:10.** ఈ లోక రాజ్యసువార్త సకల జనులకు సాక్షార్థమై లోకమందంతటను ప్రకటింపబడును; అటు తర్వాత అంతము వచ్చును. **మత్తయి 24:14**

**ఎస్.ఎం.యస్. ద్వారా ప్రతిరోజూ మీరు బైబిలు వాక్యమును ఉచితంగా పొందదలచినచో మీ మొబైల్ నెంబర్ మాకు మెసేజ్ చెయ్యండి. మీ మొబైల్ నెంబరు, పేరు, ఊరు, వయస్సు ఈ క్రింది నెంబరుకు మెసేజ్ పంపండి.**

**995 994 9984**

**మీ స్నేహితులు, బంధువులకు కూడా బైబిలు వాక్యము మెసేజ్ ద్వారా పంపాలంటే వారి మొబైల్ నెంబరు, పేరు, ఊరు, వయస్సు మాకు మెసేజ్ పంపండి.**

**ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెలుగు బైబిలు చదవండి!**

**www.blm.org.in**

**మీ స్నేహితులు, బంధువులకు తెలియజేయండి!**




!

**మీ జీవితానికో అద్భుతం అవసరమా?**

అలాగైతే గుంటూరు, కన్నావారు 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో

**ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10గంటల నుండి ఉదయం 5 గంటల వరకు**

ప్రజలందరికీ **జరిగే సంపూర్ణరాత్రి ప్రార్థనారాధన** లో ఆహ్వానం

బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.

అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V.కార్యక్రమ సందేశకులు (9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసుప్రభుని కృపవలన సజీవులైన) **బిషప్ డా॥శాంతవర్ధన్ గారు** దైవ సందేశమిచ్చి ప్రతిఒక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

గమనిక: గుంటూరు, ఎల్షద్దాయ్‌చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు

ప్రతి మూడవ శనివారం సా॥ 6 గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు విజయవాడ, ప్రభోధబుక్‌సెంటర్,C.S.i ఆడిటోరియంలో వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.

ప్రతి సోమవారం ఉదయం **గం. 6-30 ని.లకు "అద్భుతఘడియ"** T.V కార్యక్రమం '**శుభవార్త**' T.V ఛానల్లో వెలువడును.

అత్యవసరప్రార్థనాఅక్కరలకుఫోన్(0863)2354536,సెల్:09848113886

Email:santhavardhan@yahoo.com.

Web:www.goodnewsmessengers.org.in

ABUNDANT LIFE STUDIES, P.O. BOX-318,
GUNTUR-522004 (CELL:9959952838)

Website:www.abundantlifestudies.org.in

**సమృద్ధి జీవం అధ్యయనాలు**

(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)

ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.

మా అడ్రస్: అబండెంట్ లైఫ్ స్టడీస్, పోస్ట్‌బాక్స్-318, గుంటూరు-522004 (ఫోన్:9959952838)

**మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి**

**జేకి డిజిటల్స్**

1/2 సూర్యటవర్స్(బెంజిసర్కిల్ వద్ద)
నారాచంద్రబాబునాయుడు కాలనీ
విజయవాడ-520010
(ఫోన్:9849819094)

*For your*
VIDEO & AUDIO
NEEDS VISIT
JAKIE DIGITALS,
VIJAYAWADA-520010

# సువార్తలేని కరువు ప్రాంతములు

**10 గ్రామములకు ఒక్క సువార్తీకుడు, సంఘకాపరి కూడా లేని సువార్త కరువు ప్రాంతముల విషయములో ఆత్మల భారము కలిగిన సువార్తికులు, సంఘకాపరులు, మిషన్ ఆర్గనైజేషన్స్ మమ్ములను సంప్రదించినచో పై ప్రాంతముల వివరములు తెలియజేసేదము.**



క్విజ్

# జూన్ నెల ప్రశ్నలు 75

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే
ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**1. "దేవుని నక్షత్రములకు పైగా.... మహోన్నతునితో సమానునిగా చేసుకొందునా" అని ఎవరు, ఎందుకని అనుకొన్నారు?**

**2. సైన్యము, శక్తి, న్యాయము లేక చట్టము వలన కాక మరి దేనివలన సింహాసనము స్థాపించబడును?**

## మే నెల ప్రశ్నలకు జవాబులు:

**1. యెషయా7:12 ప్రకారము ఆహాజు - దేవుని శోధించుట లేదను మాట నిజమా? మీ జవాబునకు ఆధారమేమి? ఇదే యెషయా 7:17లో అష్షూరురాజు ప్రసక్తి ఎందుకు?**
**జవాబు :** సిరియారాజును, ఇశ్రాయేలురాజులను ఎదుర్కొన లేని ఆహాజు - దేవునిమీద ఆధారపడకుండ అష్షూరు రాజు సహాయము కొరకు కానుకలిచ్చి రప్పించాడు. 2రాజులు 16:7,8 చూడండి.

**2. యెషయా 8:12లో చెప్పబడిన బందుకట్టు అనగా నేమి?**
**జవాబు:** బందుకట్టు - రాజ్యాధికరామునకు అనగా ఈ సందర్భములో దేవునికి విరోధముగా తిరుగుబాటు చేయుట.

**జవాబులు ప్రతి నెల 15 తేది లోపల మాకు చేరవలయును.**

**జవాబులు ప్రయత్నించినవారు :**

**శ్రీమతి జి. అన్నమ్మదానియేలు (నరసరావుపేట)**
**శ్రీమతి టి. క్రిస్టియానమ్మ (నందికొట్కూరు)**

## ఈ నెల పోషకులు :

**ఏప్రిల్ 23 నుండి మే 19, 2011 వరకు మాకు చేరినవి.**

| | | |
|---|---|---|
| డా॥ వై.యస్. పురుషోత్తమరెడ్డి | పులివెందుల | 3000 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | వరంగల్ | 2000 |
| బిషప్.డా॥ఎమ్.ఎస్.శాంతవర్ధన్ | గుంటూరు | 2000 |
| శ్రీ జడ్.సి.దేవదానము | కర్నూలు | 1000 |
| శ్రీ నిమ్మగడ్డ సుధీర్ | హైదరాబాద్ | 1000 |
| శ్రీ దాసరి విజయభాస్కర్ | ఒంగోలు | 1000 |
| శ్రీమతి శారాబాయ్ సంపత్ | నెల్లూరు | 1000 |
| రెవ.బి. శ్యాంసన్ | ఒంగోలు | 1000 |
| శ్రీమతి రత్నకుమారి హనోకు | ఇబ్రహీంపట్నం | 800 |
| శ్రీమతి సువార్తకేరి | కావలి | 600 |
| శ్రీ హ్యారీబెన్నిసన్ | బెంగుళూరు | 500 |
| శ్రీమతి దానం మెర్సీ ఇశ్రాయేలు | నెల్లూరు | 500 |
| శ్రీమతి ముద్దా అరుణావిల్సన్ | నెల్లూరు | 500 |
| శ్రీమతి దేవకరుణమ్మ | చీమకుర్తి | 500 |
| శ్రీ డేవిడ్ లివింగ్స్టన | నెల్లూరు | 500 |
| శ్రీ గుజ్జం ఆశీర్వాదం | కావలి | 500 |
| శ్రీ పూర్ణ చంద్రరావు | బాపట్ల | 500 |
| శ్రీమతి అనంతశెట్టి ఆదెమ్మ | ఒంగోలు | 500 |
| శ్రీమతి నాగేశ్వరి భాస్కర్ | హైదరాబాద్ | 500 |
| శ్రీ హరకుమార్ | నెల్లూరు | 500 |
| శ్రీమతి సి.హెచ్.హేమలత | హైదరాబాద్ | 500 |
| డా॥ డేవిడ్సన్ సొలమన్ | చీరాల | 300 |
| రెవ. రావూరి భక్తవత్సలదాస్ | నెల్లూరు | 300 |
| రెవ. కంచెర్ల ప్రభుదాస్ | నెల్లూరు | 300 |
| రెవ. డేవిడ్రాయ్ | కావలి | 200 |
| శ్రీ కుమ్మరకుంట జయకుమార్ | నెల్లూరు | 200 |
| శ్రీ వై.టి. మిత్ర | నెల్లూరు | 200 |
| శ్రీ డేవిడ్ అలెగ్జాండర్ | నరసారావుపేట | 200 |
| శ్రీ టి.సుధాకర్ | చీరాల | 200 |
| శ్రీ రెవ. బొంతా సుధాకర్ | కావలి | 200 |
| శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| రెవ.మద్దులూరి బోయజు | ఒంగోలు | 200 |
| శ్రీ తెంటు శేఖర్ | విజయవాడ | 200 |
| రెవ. సైమన్ | కాకినాడ | 200 |
| శ్రీ శేఖర్ | విజయవాడ | 200 |
| శ్రీమతి శారా అబ్రాహాం | కాకినాడ | 200 |

పెద్ద కథ

# విశ్వాసంలో మరో మెట్టు 20

సామ్యేలుకు గవర్నమెంటు వారు చెల్లించవలసిన పెన్షన్ బకాయిలతో పాటుగా, ఆరువారాలలో చెల్లించ వలసినది అని ఉండిన కోర్టు కాగితాలను తీసుకొని కనిగిరి గవర్నమెంటు ఆస్పత్రిలో మెడికల్ ఆఫీసరు దగ్గరకు వెళ్ళాడు సామ్యేలు.

తన పితరుల దగ్గరనుండి తరతరాలుగా శతృత్వం కలిగిన వ్యక్తిని చూసినట్లుగా చూచాడు మెడికల్ ఆఫీసర్. "అసలు నీకు పెన్షనే రాదు" అన్నాడు. "నీకెలా పెన్షన్ వస్తుందో చూస్తాను" అన్నాడు. "కోర్టువారు పెన్షన్ ఇవ్వమని చెప్పారు కదండి" అన్నాడు సామ్యేలు.

"కోర్టువారికి ఏమి తెలుసయ్యా? ఇక్కడినుండి అందుకు సంబంధించిన కాగితాలు అన్నీ అకౌంటెంట్ జనరల్‌కి, హైదరాబాద్ వెళ్తే కదా నీకు డబ్బులు వచ్చేది. ముందు ఆ కాగితాలు ఇక్కడనుండి అక్కడికి వెళ్ళాలి తెలుసా?" అన్నాడు. ఆయన మాటలను, చేష్టలను, ఆయన భావావేశమును చూసి సామ్యేలు ఆయన ఎదురుగానే నవ్వాడు. ఇప్పుడు ఈ కాగితాలు ఎ.జి.కి పంపే బాధ్యత ఒంగోలు డి.యం.హెచ్.ఒ. ఆఫీసులో క్రైస్తవ గుమస్తాకి కనిగిరి సబ్‌ట్రెజర్ ఆఫీసులో ఎగతాళిచేసిన క్రైస్తవ గుమస్తాకి, కనిగిరి గవర్నమెంటు ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్‌కి దేవుడు అప్పజెప్పాడు. వారిచేతనే ఈ పని చేయిస్తాడు. లేకుంటే ఆ పని చేసేవారిని ఈ పనికి పంపిస్తాడు అని సామ్యేలు నవ్వాడు.

✦ ✦ ✦

సామ్యేలుకు 12 సంవత్సరాల వయస్సులో ఒంగోలులో అన్ని పెంకుటిల్లులే! ట్రంకురోడ్డులో ఓ చిన్న ఇంటిలో అన్నివేళలలో అన్నీనెలలలో "జున్ను" అమ్ముచుండే వారు. కొన్నిరోజులకు ఆ ఇల్లు ఓ నేతి మిఠాయికొట్టుగా మారింది. ఈ మిఠాయి నేతితో చేయబడినది కాదని నిరూపించిన 1000రూపాయలు బహుమానము అని ఓ బోర్డు కట్టబడియుండేది.

ఆ శెట్టిగారి కుమారుడు చీమకుర్తి జాన్ వెంకటేశ్వర్లు. ఆయన కష్టపడి చదివి గవర్నమెంటులో ప్రొబేషన్ డిపార్టుమెంటులో డిప్యూటి డైరెక్టరుగా పనిచేసి రిటైరై ఉన్నారు. ఆయన ఉద్యోగములో ఉండగానే ప్రభువును విశ్వసించి గొప్ప సాక్షిగా ఉన్నారు. సామ్యేలు ఓ రోజు ఆయనను చూడటానికి ఒంగోలు కర్నూలురోడ్‌లో ఉన్న ఆయనను పరిచయము చేసుకొని, కొద్దిరోజులలోనే ఆయన తో స్నేహముచేసి ఆయన సాక్ష్యము హన్నాకృపలో ప్రచురిం చాడు. తర్వాత ఆయన జీవితాన్ని చిన్న చిన్న పుస్తకాలుగా ప్రచురించాడు.

సామ్యేలు హైదరాబాద్ వెళ్తున్నప్పుడల్లా "శ్రీనివాసు లును కలిసుకోండి" అనేవారు. ఆ శ్రీనివాసులు కూడ జాన్ వెంకటేశ్వర్లువలె వయస్సు 80 సంవత్సరాలు కలిగియుంటా డని భావించాడు సామ్యేలు. రెండు సంవత్సరాలు గడిచిన తర్వాత హైదరాబాద్ వెళ్ళినప్పుడు జాన్ వెంకటేశ్వర్లు గారు సామ్యేలుకు ఫోన్ చేశాడు. శ్రీనివాసులు గారి ఫోన్ నెంబర్ ఇచ్చి, మీరు తప్పక శ్రీనివాసులును కలవండి అని చెప్పారు.

ఇక తప్పదు అనుకొని సామ్యేలు శ్రీనివాసులు గారికి ఫోన్‌చేస్తే "మీరు వచ్చేటట్లయితే అరగంటలో రండి. నేను డ్యూటీకి వెళ్ళాలి" అన్నారు.

వెంటనే గోల్కొండ క్రాస్‌రోడ్డులో బస్‌దిగి జన ప్రియ అపార్ట్‌మెంట్‌కు వెళ్ళాడు. వాకిలిమీద "ప్రైజ్ ద లార్డ్" అనే అక్షరాలు కనిపించాయి. బెల్ వత్తాడు. శ్రీనివాసులు గారు తలుపుతీశారు. పొడవుగా, సినిమా యాక్టర్‌లా ఉన్నాడు. ఆయన భార్య టీ తీసుకొని వచ్చింది. ఆమెకూడా అందంగా ఉంది. వారికి నూతనముగా వివాహమయింది. మాటలమధ్యలో "మా కులంవారే!" అన్నారు. అప్పుడు "మీదే కులమండి?" అన్నాడు సామ్యేలు.

'యానాది' అన్నాడు శ్రీనివాసులు. సామ్యేలు 1964 నుండి ఒంగోలు చుట్టుప్రక్కల 'యానాదు'ల మధ్య సేవ చేస్తుండేవాడు. కానీ ఇంత అందమైన వారిని చూడ లేదు. ఆయన విద్యుత్ సౌధాలో ఇంజనీరుగా పనిచేస్తున్నారు.

ఆయన వెంటనే ఫోనుచేసి ఆయన చెల్లెలు హేమలతతో "ఒంగోలు నుండి పాస్టరుగారిని తాతయ్య జాన్ వెంకటేశ్వర్లు పంపించారు" అన్నాడు.

ఆమె గవర్నమెంటు ట్రెజరీన్ డిపార్టుమెంటులో గ్రూపు1 ఆఫీసర్‌గా పనిచేస్తుంది. "ఇప్పుడు ఆఫీసులో ఉన్నాను. సాయంకాలం చూస్తాను" అన్నది. కాని పది నిమిషాలు ఆగి మరలా సామ్యేలుకు ఫోన్ చేసి "మీరు లోయర్ ట్యాంక్‌బండ్ వద్ద రామకృష్ణ మఠము దగ్గర సాయి హాస్పిటల్‌కి రండి" అని చెప్పింది.

సామ్యేలు ఓ ఆటోలో హాస్పిటల్ వద్ద దిగి క్లాస్ వన్ ఆఫీసర్ హేమలతగారి కొరకు చుట్టు చూస్తున్నాడు. ఇంతలో ఓ టెన్త్ క్లాస్ చదివే అమ్మాయి వచ్చి "సామ్యేలు పాస్టరుగారు మీరేనా?" అన్నది. "హేమలతగారు ఎక్కడ ఉన్నారు?" అన్నాడు సామ్యేలు. "నేనే హేమలతను" అన్నది. అంతే! సామ్యేలు నోరు తెరుచుకొనే ఉండిపోయింది.

"ఇంటికి వెళ్దాము రండి" అని ఓసందులోనికి తీసుకొని వెళ్ళింది. అక్కడ ఆమెచెల్లెలు అరుణ గ్రూప్ 1 పరీక్షలకు సిద్ధపడుతున్నది. ఇంట్లోకి అడుగుపెట్టగానే "ఇప్పుడు చెప్పండి అంకుల్! యేసుప్రభువుకు మీకు ఉన్న పరిచయం ఎంత?" అన్నది. ఆ ప్రశ్నలోనే ఆమెకు యేసు ప్రభువుతో ఉన్న సంబంధం సామ్యేలుకు అర్థమయింది.

సామ్యేలు తన సాక్ష్యము చెప్పడం ప్రారంభించిన పదిహేను నిమిషాలలో హేమలత, అరుణ ఇద్దరూ ఒక్కసారే కూర్చున్న చాపమీద నుండి లేచి నిలుచుని "మీరెండు కండ్ల లోనుండి వెలుతురు వస్తుంది అంకుల్" అని ఆశ్చర్య పోయారు. అలా హేమలతతో సామ్యేలుకు పరిచయము అయింది.

ఇప్పుడు సామ్యేలు పెన్షన్ విషయంలో కనిగిరి హాస్పిటల్ డాక్టరు పెడుతున్న చిక్కులు హైదరాబాద్‌లోని హేమలత తెలుసుకొని నెల్లూరు ట్రెజరీ ఆఫీసులో పనిచేస్తున్న హరిబాబుగారితో సంప్రదించి సామ్యేలును ఒంగోలులో హరిబాబుగారిని కలుసుకొమ్మని చెప్పింది. సామ్యేలు తనకు పెన్షన్ నెల్లూరు ట్రెజరీలో తీసుకొనేటట్లుగా ఏర్పాటు చేసి నందున హరిబాబుగారు సామ్యేలును చాలా ఆదరించారు. నెల్లూరు జిల్లా ట్రెజరీ ఆఫీసుకు, ఒంగోలులో జిల్లా ట్రెజరీ ఆఫీసుకు ఆఫీసర్ ఒకరే అయినందున చట్టానికి వ్యతిరేక ముగా పనిచేస్తున్న కనిగిరి మెడికల్ ఆఫీసర్‌మీద వారికి చాలా కోపం వచ్చింది. ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ డిపార్ట్‌మెంటు అంతటిలో హరిబాబు గారికి ఉన్న మంచిపేరు, కార్యదీక్షత, అడ్మినిస్ట్రేటివ్ కెపాసిటి తెలిసి ఉండినందున ఒక వారం లోపలే సామ్యేలుకు రావలసిన డబ్బులు చెల్లించారు. పెన్షన్ మాత్రం నెలకు నాలుగువందల అరవై రూపాయలుగా నిర్ణయించారు. మిగిలినది పి.ఆర్.సి. కాగితాలు వచ్చిన తర్వాత మొత్తం పెన్షన్ వస్తుంది అన్నారు.

సామ్యేలు సెలవులో ఉండిన ఆరు సంవత్సరాలకు ఒంగోలు జిల్లా వైద్యఅధికారి సాంక్షన్ చేయవలసి ఉంది. సామ్యేలు దేవునికి ఇలా ప్రార్థన చెయ్యటం ప్రారంభించాడు. "ప్రభువా! నేను నీ దాసుడను. పెన్షన్ ఇప్పించావు. అది నాలుగు వందలయినా, నాలుగు వేలయినా, నలభై వేలైనా ఒక్క నెలకి సరిపోదు. నా సేవ నీకు తెలుసు. కనుక నేను ఏ గవర్నమెంటు ఆఫీసరు దగ్గర చేతులు కట్టుకొని నా సంగతి వివరించకుండా నీవే చెయ్యాలి. నేను ఇంతవరకు ఏనాడు ఏ గవర్నమెంటు ఆఫీసరు దగ్గర నా సొంత పని కొరకు బ్రతిమాలుకోవడం గాని, యాచించటం కానీ జరుగ లేదు. కనుక నేను కాగితాలు పంపిస్తానే గాని వ్యక్తిగతముగా ఎవరిని కలుసుకోను" అని ప్రార్థించటం ప్రారంభించాడు. పి.ఆర్.సి. కాగితాలు కనిగిరికి పంపించాడు. ఇక ఏమి మాట్లాడకుండా ఇప్పుడు తనకు సాంక్షన్ అయిన 460రూ. అది ఎంతయినను అది సాతానుమీద విజయమే కదా! అని సంతోషించాడు సామ్యేలు. అంతేకాదు ఒంగోలు జిల్లా మెడికల్ ఆఫీసులోని క్రైస్తవగుమస్తా కనిగిరి ఆఫీసులో క్రైస్తవ గుమస్తా కనిగిరి మెడికల్ ఆఫీసరు మీద పోరాటము ప్రభువే నడిపించాడు అని ప్రభువుకు స్తోత్రము చెల్లించాడు సామ్యేలు.

యేసునామము ధరించని హరిబాబుగారు కాని నాటి జిల్లా ట్రెజరీఆఫీసరు కాని తోటిమానవుల యెడల వారికి ఉన్న మానవత్వపు విలువలు ఇతరులకు సహాయం చేయడంలో సామ్యేలుకు మాత్రమే కాకుండా అందరియెడల చట్టానికి లోబడే కార్యనిర్వహణను చూసి ఆశ్చర్యపోయాడు.

అన్యులలో యేసునామము ధరించని ఆఫీసర్లు చాలామంది సామ్యేలుతో మాట్లాడేటప్పుడు "మాకొరకు ప్రార్థించండి చాలు" అని అడగటం విని ఆశ్చర్యపోయాడు. సామ్యేలు నాడే కాదు నేటివరకు అన్యులైన ఆ ఆఫీసర్లను పూర్తి రక్షణ లోనికి నడిపించమని ప్రార్థిస్తూనే ఉన్నాడు.

సంవత్సరాలు గడిచేకొలది సామ్యేలు రచించిన పుస్తకాలు పదిమంది చదవటం, అభినందనలు వ్రాయటం పెరిగిపోయింది. సామ్యేలు ప్రయాణములో – బొబ్బిలి పట్టణంలోని పెద్ద ఇంగ్లీషు మీడియం స్కూలు నడిపిస్తూ కెనడియన్ బాప్టిస్టు సంఘమును నడిపిస్తున్న రెవ. విజయ కుమార్ గారి దగ్గరనుండి ఉత్తరం వచ్చింది. ఆగష్టు నెల 2వ తారీఖున వారి చర్చిలో దేవుని వాక్యము ప్రకటింప వలెనని ఆహ్వానించారు. 3వ తారీఖు ఆదివారం అయి నందున మూడవ తారీఖున బొబ్బిలి వస్తానని ఫోన్ చేశాడు సామ్యేలు.

1947లో సామ్యేలు తండ్రిగారు సామర్లకోట రైల్వేస్టేషనులో "హిగిన్ బాదమ్స్" బుక్‌షాపు నడిపించనందు వలన భారతదేశపు మొదటి స్వాతంత్ర్యదినోత్సవము నాడు విట్టెకర్ గర్ల్స్ స్కూలులో మూడవ తరగతి చదువుచున్న సామ్యేలు హాజరయినాడు. నాటినుండి నేటివరకు ఆ స్కూలు ను అమితముగా ప్రేమించి హన్నాకృప పత్రికను ఆస్కూలు ప్రధానోపాధ్యాయురాలి పేరుమీద పంపిస్తున్నాను. ఇన్ని సంవత్సరాలలో అనేకమంది ప్రధానోపాధ్యాయినులు మారి పోయారో సామ్యేలుకు తెలియదు. నాటికి నేటికి విమల రాజేశ్వరరావు అమ్మగారు రెండు వేలరూపాయలు చందా పంపించారు. కాబట్టి ఆగష్టు 2న శనివారం సామర్లకోటలో విమలమ్మ గారింట్లో గడిపి, 3వ తేదీన బొబ్బిలి చేరాలని యోచించాడు సామ్యేలు. విమలమ్మగారు ఆ స్కూలు ప్రధానో పాధ్యాయినిగా రిటైరై రాజేశ్వరరావుగారు స్టేట్‌కంతా కన్వీనర్‌గా రిటైరైనారు.

విమలమ్మగారు రాజేశ్వరరావుగారు హృదయ పూర్వక ఆతిథ్యము ఇచ్చి మరలా సామ్యేలుకు వెయ్యి రూపాయలిచ్చి బొబ్బిలికి రైలు ఎక్కించారు.

బొబ్బిలిలో విజయకుమార్ వసంతకుమారి దంప తులను అంతకుముందు సంవత్సరం క్రితం విజయకుమార్ గారి తండ్రిగారైన వింజమూరి విమల్ కుమార్ శర్మగారి దగ్గరకు వచ్చినప్పుడు విజయకుమార్ దంపతులను ఓ అయిదు నిమిషాలు మాత్రము చూసినప్పుడు వారిద్దరు చాల చిన్నవారిగా ఇంకా పిల్లలు కలుగనివారిగా భావించాడు. అయితే ఇప్పుడు వారికి ఇద్దరు మగపిల్లలు. ఇద్దరు డాక్టరు కోర్సు యం.బి.బి.యస్. పూర్తిచేశారని విని ఆశ్చర్య పోయాడు. ఆదివారం చర్చిలో వాక్యపరిచర్య అయిన తర్వాత రెండురోజులు వారింట్లో ఉండి వారి సేవా కార్యక్రమాలు చూచాడు. ఆగష్టు 2వ తారీఖు విజయకుమార్ జన్మదినమని తెలిసింది. వసంతకుమారి చెల్లెలు జయకుమారి, ఆమె భర్త పట్నాయక్ గారిని కలుసుకొన్నాడు. డాక్టరు చదివినా ఎంతో అణకువ కలిగిన దత్, శర్మ గార్లతో చాలసంతోషంగా కాలం గడిచిపోయిన తర్వాత విజయకుమార్‌గారి ఆఫీసులో కూర్చుని మాట్లాడేటప్పుడు ఆయన అమెరికాప్రయాణం గురించి 'వీసా' కొరకు ప్రార్థించమన్నారు. తర్వాత ఇరవై అయిదువేల రూపాయలు ఇచ్చి ఏదైనా ఒక పుస్తకం ప్రింటు చేయించమన్నారు. సామ్యేలు ఒంగోలు తిరిగివచ్చిన పదిహేను రోజులలో విజయకుమార్‌గారికి వీసా వచ్చింది. రెండునెలలు తర్వాత వారు ఇండియా తిరిగి వచ్చేటప్పటికి వారు ప్రింటు చేయించిన పుస్తకము తయారయినది.

2006లో జరిగిన ఈ సంఘటలతో సామర్లకోట లోని విమల రాజేశ్వరరావుగారి కుటుంబముతోను, బొబ్బిలి లోని మిషెనరీ శర్మగారి కుటుంబముతోను బంధుత్వము పెరిగింది. ఈ విధముగా దేవుడు సామ్యేలుకు అతని రచనల ద్వారాను హన్నాకృప మాసపత్రిక ద్వారాను ఆంధ్రప్రదేశ్ అంతట బంధువులను ఏర్పాటుచేయడం ప్రారంభించినాడు.

✦ ✦ ✦

ఒంగోలు ఆసుపత్రిలో హెడ్‌నర్సుగా పనిచేసున్న పద్మిని – సామ్యేలుకు మరదలు అవుతుంది. అయితే సామ్యేలును చిన్నతనమునుండి 'అన్నా' అని పిలుస్తుంది. ఆమె గవర్నమెంటు హాస్పిటల్ సూపరిటెండెంట్ గారికి ఏర్పాటుచేయబడిన క్వార్టర్సులో ఇద్దరు కుమారులతో నివసిస్తుంది. ఆ ఇద్దరు కుమారులు అమెరికాలో ఇద్దరు

అక్కచెల్లెండ్రను పెండ్లి చేసుకొని అమెరికాలోనే కాపుర ముంటున్నారు. పద్మిని హాస్పిటల్‌లో ఉద్యోగము చేస్తున్నది.

ఓ ఉదయాన్నే సామ్యేలుకు ఫోన్ చేసింది – "అన్న! మన హాస్పిటల్‌కి క్రొత్త డి.యం.హెచ్.ఓ. గారు వచ్చారు. నీకు వీలయినప్పుడే ఇల్లు ఖాళీ చెయ్యమన్నారు. కాని నేను రాత్రి క్వార్టర్సు ఖాళీ చేసాను. ఆయన ఇప్పుడు క్వార్టర్సులో ఉన్నారు. నువ్వు వెళ్ళి ఆయనను పరిచయము చేసుకో. నీ పెన్షన్ కాగితాలు ఆయనే సంతకాలు చేయాలి" అని చెప్పింది.

"అమ్మా! నేను కాగితాలు ఆఫీసులో సబ్‌మిట్ చేశాను. ఆఫీసరుగారు ఎప్పుడు సంతకము చేసినా పరవా లేదు. ఒకవేళ సంతకము చెయ్యకపోయినా పరవాలేదు. దేవునికి అప్పజెప్పాను. ఆయన చిత్తం నెరవేరుతుంది" అన్నాడు సామ్యేలు.

"ఆ సంగతి నాకు తెలుసన్నా! కాని ఈ ఆఫీసరు విశ్వాసి. ఆయనను కలుసుకోవడానికి అభ్యంతరం ఏమిటి? ఆయన పేరు సోనార్‌బాబు గారు" అన్నది.

"ఆయన విశ్వాసి అయితే నేను సువార్తికునిగా ఇప్పుడే వెళ్ళి వారిని చూస్తాను. కాని నా విషయం ఆయనకు ఏమీచెప్పను. క్రైస్తవ నవలా రచయితగాను, క్రైస్తవ మాస పత్రిక ఎడిటర్‌గాను మాత్రం పరిచయము చేసుకొని పలుక రిస్తాను" అన్నాడు.

"సరే! నీ ఇష్టం" అని ఫోన్ కట్ చేసింది పద్మిని. సామ్యేలు వెంటనే కొన్ని నవలలు, మాసపత్రిక తీసుకొని హాస్పిటల్ క్వార్టర్సుకు వెళ్ళాడు. అక్కడ ఉండే అటెండరు పాతవాడైతే సామ్యేలు డ్రైవర్ అని ఆఫీసర్‌తో చెబుతాడు. కనుక నన్ను తెలిసిన అటెండర్‌ని అక్కడ లేకుండా చేయి ప్రభువా! అని ప్రార్థించుకొంటూ సైకిల్ ఎక్కాడు సామ్యేలు.

ఉదయమే డి.యం.హెచ్.ఓ.గారు ఒక్కరే క్వార్టర్సు బయట కూర్చుని సెల్‌లో ఎవరితోనో మాట్లాడుతున్నాడు. ఆయన అటెండరు ఎవరో సామ్యేలు తెలియని క్రొత్తవాడు. ఫోనులో మాట్లడుతూనే సామ్యేలును కుర్చీలో కూర్చో మన్నాడు. సామ్యేలు నిలుచునే ఉన్నాడు. ఫోను ముగించి షేక్‌హ్యాండ్ ఇచ్చాడు. సామ్యేలు తన రచనలు నాలుగు, రెండు నెలల పత్రికలు ఇచ్చాడు. "మిమ్మల్ని చూడాలని వచ్చాను సార్!" అన్నాడు సామ్యేలు. కొంచెంసేపు మాట్లడిన తర్వాత సామ్యేలు సెలవు తీసుకొంటుంటే "అరె! వెళ్ళి పోతున్నారేంటి? లోపలకు రండి" అని అటెండరుతో కాఫీ ఇప్పించి, "ప్రార్థన చెయ్యండి" అని టీపాయివద్ద మోక రించాడు. సామ్యేలు మోకరించి ప్రార్థనచేసిన తర్వాత ఆయన లోనికివెళ్ళి అయిదు వందల రూపాయలు చేతిలో పెట్టారు. సామ్యేలు పద్మిని వద్దకు వెళ్ళి సంగతంతా చెప్పాడు.

"ఆయనకు నీసంగతంతా చెబితే పెన్షన్ కాగితాలు త్వరగా హైదరాబాద్ వెళ్తాయి కదా!" అన్నది. సామ్యేలు ఏమీ మాట్లడలేదు.

రెండు నెలలు గడచిపోయాయి. జిల్లా వైద్యాధికారి ఆఫీసునుండి ఓ కాగితం వచ్చింది. సామ్యేలుకు ఆరు సంవత్సరాల లీవు కాలము వైద్యాధికారి మంజూరు చేసి కాగితాలు హైదరాబద్ వెళ్ళినట్లుగా వ్రాసి ఉన్నది.

మరునాడు ఉదయాన్నే వైద్యాధికారి సోనార్‌బాబు ఇంటికి వెళ్ళాడు సామ్యేలు. ఆయన "రండి పాస్టరుగారు" అని పిలిచాడు.

లోనికి ప్రవేశిస్తూ "సార్! ఇప్పుడు నేను పాస్టరు గారినే, కాని ఒకప్పుడు నేను మెడికల్ డ్రైవర్‌నేనండి" అన్నాడు.

"ఇప్పుడేమయినా పని ఉన్నదా?" అని అడిగాడు ఆఫీసరు.

రెండు నెలల క్రితం మిమ్ములను చూచినప్పుడు నా లీవు కాగితాలు మీ ఆఫీసులో ఉండినవి. కాని ఇప్పుడు వాటిమీద మీరు సంతకం చేసి మంజూరు చేశారు. మీకు వందనములు చెప్పటానికి వచ్చాను అన్నాడు సామ్యేలు.

"మీ పేరు?" అన్నాడు ఆఫీసరు.

"సామ్యేలు" అని చెప్పాడు. ఆఫీసరు కొంచెం ఆలోచించి "యస్, (అవును) నాకు గుర్తుకు వస్తున్నది. మీ కాగితాలు నేను సంతకం చెయ్యడానికి వీలులేదు. కానీ నాకు సంతకం చెయ్యమని ఏదో 'ఫోర్సు'(ఒత్తిడి) వచ్చింది. సంతకము చేసాను. గుడ్" అన్నారు.

ప్రార్థన చేసి ఇంటికి వచ్చాడు సామ్యేలు.

**(సశేషం)**

# కీ॥శే॥ వై.యస్. చిన్నకొండా రెడ్డి గారు



**తండ్రిని గూర్చి... ప్రకాశరెడ్డిగారు**

(యస్.కమలమ్మ, ఐదవచెల్లెలు, పులివెందుల గారి మాటలలో) నాకు పదిసంవత్సరాలు వయస్సు ఉన్నప్పుడు ఉమ్మడి కుటుంబము నుండి అందరూ వేరువేరుగా కాపురాలను ఏర్పాటుచేసుకున్నారు. అప్పుడు ఇంకా చిన్న కుమారుడు పురుషోత్తమ రెడ్డికి మరియు రాజక్కకు, మేరక్కకు మరియు నాకు వివాహము కాలేదు. పురుషోత్తమరెడ్డి అన్న విద్య మరియు వివాహపుబాధ్యతలు చిన్నకొండారెడ్డి అన్నే తీసుకుని చక్కగా నిర్వర్తించినారు. ఆడపిల్లలమైనా కూడా మా చదువులు, పోషణ మరియు వివాహవిషయాలు మా తల్లి దండ్రులే తీసుకున్నారు. ఏ సహాయమైనా చిన్నకొండారెడ్డి అన్న దగ్గరికి వెళ్ళి అడిగితే వెంటనే స్పందించేవారు. తన పిల్లలతోపాటు చెల్లెండ్రమైన మమ్మల్ని తన పిల్లలుగా ప్రేమించినారు.

నా వివాహమైన తరువాత నా భర్తను (లేట్) దేవదానముగారిని చాలా గౌరవించేవాడు. ఎంతగానో ప్రేమించేవాడు. నా పిల్లలకు ఎప్పుడూ పండ్లుతెచ్చి ఇచ్చేవారు. ఇంటికొచ్చి తిరిగి వెళ్ళేటప్పుడు నా పిల్లలకు కొత్త రూపాయి నోట్లు వాళ్ళ చేతుల్లో ఉంచేవారు. వారు ఎంతో సంతోషంగా తీసుకొనేవారు. ఈ రీతిగా ఎంతగానో ప్రేమించేవారు.

మా అమ్మ చనిపోయినప్పుడు నేను ఏడుస్తుంటే చిన్నన్న నా దగ్గరికి వచ్చి "దేవుడు అమ్మను తన దగ్గరకు పిలుచుకుంటే ఎందుకు తీసుకున్నాడో అనే హక్కు మనకు లేదు" అని చెప్పి, నన్ను ఓదార్చినాడు. "అమ్మలేని లోటు మా అందరికంటే నీకే ఎక్కువ అని నాకు తెలుసు. నేను అర్థం చేసుకోగలను" అని నన్ను ఎంతగానో ఓదార్చినాడు. నా భర్త ప్రభువునందు నిద్రించినప్పుడు కూడా నన్ను ప్రత్యేకంగా ఓదార్చి ధైర్యం చెప్పినాడు.

**చిన్నన్న ప్రార్థనకు ఇచ్చే ప్రాముఖ్యత :**

ఆదివారం ఆరాధనకు చర్చికి టైమ్ కంటే ముందుగా వచ్చేవారు. అన్నివిషయాలలో ప్రార్థనకు ఎప్పుడు అధిక ప్రాధాన్యత ఇచ్చేవారు. క్రిస్మస్ మరియు నూతన సంవత్సరము ఈస్టర్ మొదలగు పండుగరోజుల్లో ఉదయాన్నే బంధువులు, స్నేహితులు ఇళ్ళకు తను వెళ్ళి ప్రార్థనచేసి శుభాకాంక్షలు చెప్పేవారు.

యెహోషువ 24:15లో సెలవిచ్చినట్లుగా, "నేనును నా ఇంటివారును యెహోవాను సేవించెదము" అన్నరీతిగా కుటుంబప్రార్థనకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. మా తండ్రిగారు ప్రభువులో గొప్ప విశ్వాసముగల వ్యక్తి. ఆ విశ్వాసాన్ని మా చిన్నన్న ఎక్కువగా కాపాడుకున్నారు.

**చిన్నన్న చివరి దినాలు :**

చిన్నన్న బెడ్‌లో ఉన్నప్పుడు నేను, సరస్వతమ్మ, రాజారెడ్డి అన్న భార్య జయమ్మ తనను చూడటానికి వెళ్ళాము. అప్పుడు ఒక మ్యాగజైన్ ఇచ్చి నన్ను చదివి ప్రార్థన చెయ్యమన్నారు. నాకు చాలా ఆశ్చర్యమేసింది. మా చిన్నన్న తను ప్రభువునందు నిద్రించకముందు మా స్వగ్రామమైన బలపనూరు గ్రామానికి అనేకసార్లు వెళ్ళి కొందరినైనా ప్రభువులోనికి తీసుకురావడానికి ఎంతగానో తన వంతు ప్రయత్నం చేసినారు. చనిపోకముందు రోజు కుటుంబ సభ్యులందరినీ పిలిపించి అందరి తలలమీద చేతులుంచి, "యేసుప్రభువు నిన్ను దీవించునుగాక!" అని ప్రతిఒక్కరిని దీవించినాడు.

ఇంకా కొందరికి, "యేసే ప్రభువు! ఆయనే దేవుడని" సాక్ష్యమిచ్చినారు. యాకోబు తన కుమారులందరిని దీవించినట్లుగా మా అన్న అందరిని దీవించిన సంఘటన నాకు ఇప్పటికీ గుర్తు. రాజైన దావీదు మరణకాలము సమీపించినప్పుడు తన కుమారుడైన సొలోమోనుకు, "ధైర్యము తెచ్చుకొని నిబ్బరము కలిగి నీ దేవుడైన యెహోవా ఆజ్ఞలను అనుసరించిన యెడల నీవు ఏ పని పూనుకొనినను, అన్నిటిలో వివేకముగా నడుచుకొందువు" అని 1రాజులు 2:1-5లో సెలవిచ్చినట్లుగా అందరినీ దీవించి ధైర్యపరచి ప్రభువు పిలుపు అందుకొని 14-11-1993వ సంవత్సరము ప్రభువునందు నిద్రించినారు. కీర్తనలు 116:15

**శ్రీ వై.యస్.సి.కొండారెడ్డి గారి జీవన ప్రత్యేకతలు**
(కంభాల బాల జోజిరెడ్డి, పెద్దఅల్లుడు, పులివెందుల గారి మాటలలో)

మా మామగారు శ్రీ వై.యస్.సి. కొండారెడ్డిగారి జీవన విధానములో ఎంతో ప్రత్యేకత ఇమిడియున్నది. అది దేవుడు ఆయనకు అనుగ్రహించిన వరము.

1. ఆయన నీతి, ధర్మము, ప్రేమ, వినమ్రత, దయ, నిస్వార్ధము, కష్టము, క్షమాగుణము, మొదలగు అష్టభాగ్యము లను కలిగి, అనుదిన జీవితములో అలవరచుకొని జీవించి సాటి మానవాళికి ఎనలేని ప్రేమను పంచియిచ్చాడు. తోటి మానవులను తన కంటే అధికులు అని భావించి జీవించి చూపెట్టాడు.

2. రక్షకుడు, విమోచకుడు, సృష్టికర్తయైన యేసుప్రభువు నందు సంపూర్ణమైన విశ్వాసంతో జీవనయాత్ర కొనసా గించాడు. యేసుప్రభువు రక్షణ కార్యమును మరణ పునరుత్థానమును నిత్యజీవమును గూర్చి ఆఖరి గడియవరకు ప్రకటించాడు.

3. పాటలు, ప్రార్ధనలు జరుగుచుండగా అందరిని హృదయ పూర్వకముగా దీవించాడు. చిట్టచివరిగా మా అత్తగారు శ్రీమతి రజమ్మ గారిని దీవించి ధైర్యపరిచాడు. అటు పిమ్మట నెమ్మదిగా క్రీస్తునందు నిద్రించాడు.

4. 'మట్టి వేయక ముందు ఆరుసంవత్సరముల వయసుగల నా చిన్న మనుమరాలు వీణ' మా తాత మళ్ళీ లేస్తాడు– అని పలుకగా, పాస్టరుగారు వెంటనే 'తాతగారు తప్పకుండా మళ్ళీ లేస్తాడు అమ్మా' అని తెలియజేసారు. అటు పిమ్మట సమాధిని మూసివేశారు.

5. కంభం బాలజోజిరెడ్డి అయిన నేను మామగారితో జీవన యాత్రను కొనసాగించి, చూచి, విని పైన తెలియజేసిన వాస్తవములను అతి క్లుప్తంగా వ్రాయుచున్నాను.

**దైవ సహవాసి – మానవ శ్రేయోభిలాషి** (సి. వేద మణి, రెండవ కుమార్తె, పులివెందుల గారి మాటలలో)

మా తండ్రిగారిని గురించి వ్రాసే పుస్తకంలో ఏదైనా నన్ను కూడ వ్రాసి ఇవ్వమని తమ్ముడు ప్రకాష్‌రెడ్డి అడిగి నప్పుడు ఏమి చెప్పలేకపోయను. నాన్నగారి గురించి వ్రాయడం ఎక్కడ మొదలుపెట్టాలని ఆలోచిస్తే, అది అంతు పట్టని సమస్య అని అనుకున్నాను.

ఆయన అన్ని విషయాలలో చాల క్రమశిక్షణ కలిగి ఉండేవారు. ఉదయం ఆరు గంటలకు సిద్ధపడేవారు. నిత్యం ప్రార్ధనలో గడిపేవారు. పండుగలసమయం అంటే ముఖ్యంగా క్రిస్మస్ మరియు జనవరి మొదటి తేదీలలో ఏదో ఒకరోజు అందరి ఇండ్లకు వచ్చి తప్పనిసరిగా ప్రార్ధనలు చేసేవారు. కుటుంబములో అందరి కష్టాలు తనవిగా భావించేవారు. తప్పనిసరిగా ప్రతి ఆదివారం గుడికి వెళ్ళేవారు. మమ్మల్ని కూడా గుడికి ప్రోత్సహించింది, ప్రార్ధనలో నడిపించింది ఆయనే. మా అత్తగారు లక్ష్మమ్మగారు చనిపోకముందు దాదాపు నాలుగు మాసములు మంచములో ఉండినారు. ప్రతిదినం క్రమం తప్పకుండా వచ్చేవారు, ఆమె క్షేమం అడిగేవారు.

మా పెద్దకుమారుడు దాదాపు ఇరవై సంవత్సరాలు యాక్సిడెంటులో వెన్నెముక దెబ్బతినడం వల్ల కదలిక లేకుండా మంచములో ఉండినాడు. మాట్లాడగలడు, బాగుగా వినగలడు. అట్టి సమయంలో నాన్నగారు బైబిలు గ్రంధం ఆదికాండము మొదలుకొని ప్రకటన గ్రంధం వరకు రోజూ వచ్చి మొత్తం చదివి వినిపించారు. అది నా జీవితంలో మరువలేని ఘట్టం. ఆయన ప్రార్ధనలవల్ల మేము మనశ్శాంతి గా జీవించగలుగుచున్నాము. ఆ పిల్లవాడు చనిపోయిన తరువాత కూడా ఆయన తిరగ గలిగిన దినాలు తప్పనిసరిగా వచ్చేవారు. ఆ అనుభవంలోనే మేము క్రీస్తుకు దగ్గరగా చేర్చబడినాము.

**(సశేషం)**

**ప్రసంగములు పత్రికలో ప్రచురణ కొరకు పంపవద్దు**

# శారా అబ్రాహాము

**శ్రీమతి శారా అబ్రాహాము, కాకినాడ**

2007 జనవరి 19న నా భర్తకి హైఫీవరు విపరీత మైన చలి, మోషన్స్ కూడా! చాలా కంగారు కలిగింది. మరల మార్చి 16న విపరీతంగా వణికిపోతూ చలి జ్వరం వచ్చి హాస్పిటల్ల్లో అడ్మిట్ చేయాలి అన్నారు వైద్యులు. దేవుని దయవల్ల అడ్మిట్ కాలేదు. అదే సంవత్సరం సెప్టెంబరు 15న నాకు ఆరుసార్లు మోషన్సు, ఐదుసార్లు వాంతులు అయినా ప్రభువు స్వస్థతనిచ్చారు. కేవలం ప్రార్థనలతోనే. దేవునికి స్తోత్రములు!

చేతబడులు, దెయ్యపు బాధలు, వాస్తుదోషాలు సమస్తమూ యేసునామంలో ప్రార్థనల ద్వారా బాగుపడ తాయి. వేలకు వేలు భూత వైద్యునికి ఇవ్వనక్కర్లేదు. ఈ నిజదేవుని మహిమ తెలియక ఎందరో నశించిపోతూ కొందరు చనిపోతున్నారు కూడా!

మా బంధువుల మనుమడికి చంటిపిల్లాడిగా ఉన్నప్పుడు ఏ వ్యాధి వచ్చిందో గానీ వేలకు వేలు ఖర్చుచేసి హేమాహేమీల వంటి వైద్యులను మార్చి మార్చి ఎన్నో హాస్పిటల్స్‌కి త్రిప్పారు. చనిపోతాడు అన్నారు వైద్యులు. బ్రెయిన్‌కు సంబంధించిన భయంకరమైన వ్యాధి. వాళ్ళ అవస్థలు చూచిన నాకు చాలా జాలి కలిగి ఆ కోడలితో, ఆ బాబుని తీసుకొని మా ఆత్మీయ తండ్రితో ప్రార్థనలు చేయించి అదేరోజు ఉపవాస ప్రార్థనలో అందరితో, ఆ ఆరాధన కన్నీటితో ప్రార్థనచేసి చేయించాను. లైఫ్ లేదన్న అబ్బాయికి ఆశ్చర్యం! ఆ బాబు బ్రతికి చక్కగా చదువులో ముందుకు సాగుతూ ప్రయోజకుడైనాడు. యేసు దేవుని మహిమతో! కానీ ఆ చిన్న ప్రాయంలో వాళ్ళు నల్లటిదుస్తుల విగ్రహం పేరు పెట్టారు.

మా అమ్మాయి తోటికోడలికి ఆరు సంవత్సరాలు గా పిల్లలు లేరని మేము ప్రార్థనచేశాము. యేసయ్య ప్రార్థన లతో బాబు పుట్టాడు. కుటుంబీకుల కులానికి భయపడి విగ్రహారాధికురాలిగానే ఉండిపోయింది.

మా ఇంట్లో అద్దెకి ఉన్న ఒకామె మూడవసారి కాన్పుకెళ్తూ రక్తంలేదని బలహీనురాలై ఉండి చింతిస్తుంటే యేసురక్తం అని బల్ల ఎక్కుతూ ప్రార్థించు అని చెప్పాను. యేసయ్యను నేనుకూడా ప్రార్థించగా ఆమెకి సుఖప్రసవం జరిగి బాబు పుట్టాడు.

1989లో మా బాబుకి ఛాతి నొప్పి వచ్చింది. నూనెరాసి ప్రార్థించి డాక్టరు వద్దకి తీసుకెళ్ళి పరీక్ష చేయిస్తే సహజమైన నొప్పే, సమస్యలేదు అన్నారు. ప్రభువు నామమునకు స్తోత్రములు!

మా మనుమరాలు కీర్తికి ఒక సంవత్సరం చంటిపిల్లగా ఉండగా హైఫీవరు వచ్చింది. ముందు పాస్టరు గారితో ప్రార్థన చేయించాము. స్వస్థత కలిగింది. రెండవ సంవత్సరం వస్తుందనగా అడుగులు వేస్తూ మా ఇంటి గుమ్మంలో కూర్చుని ఉంది(రోడ్‌పైన).

మా వీధిలో అసలే గేదెల పెంపకాలు ఎక్కువ. ఒక గేదె అటుగా వచ్చేస్తుంటే నా కుమార్తె, నేను కంగారుపడి ఆందోళనతో వేగంగా బయటకు వచ్చాము. దేవుడే ఆ పాపని ఇటు ఉన్న పిల్లను అటుగా త్రిప్పాడు. (ఎవరో త్రిప్పితే తప్ప చంటిపిల్ల తిరుగదు కదా! అంత జ్ఞానంలేదు, ఉండదు.) గేదె అడుగు వేసిందంటే తలో, పొట్టో, కాళ్ళో ప్రెస్ అయి అక్కడికక్కడే మరణించును. హల్లేలూయా! దేవునికార్యాలు అలాగే ఉంటాయి – పూర్తిగా ఆయనను ఆనుకున్నవారికి.

2010లో ఇల్లు సర్దుతుండగా, సన్‌సైడ్ పైకి ఎక్కడం కోసం (పాతస్టూలు కంగారులో గుర్తించక) మా బేబి ఎక్కింది. నేను ప్రక్కరూంలో ఉన్నాను. అంతే! అయ్యో తండ్రీ! అని ఏడుపుతో బిగ్గరగా కేక వేసింది. స్టూలు చెక్కది కనుక మధ్యలో ముక్క విడిపోయి ఖాళీలో పాపకాలు దిగిపోయింది. మోకాలు వరకూ ఆ ఇరుకులో ఉండి పోయింది. కన్నీటితో ఇద్దరం ప్రార్థనచేస్తూ ఆ కాలును

తీయడం చాలా కష్టమైంది. అలా స్పీడుగా దిగబడడం వల్ల మోకాలుకి చాలా ప్రాబ్లమ్ వస్తుంది. కానీ మా బేబి 12 సంవత్సరాల వయస్సు నుండి విశ్వాసి. దాని ప్రార్థన, నా ప్రార్థనల వల్ల మా కుటుంబంలో కీడు రాకుండా మన యేసయ్య కాపాడినాడు. హల్లేలూయా!

ఎవరువచ్చినా ఈ సాక్ష్యంవిని ఆ విరిగిన స్టూల్ చూసి చాలాదిగ్భ్రాంతి చెందుతారు. ఎంత కాపుదల? మోకాలులోగాని, పాదం మడిమలోగాని ఖచ్చితంగా ఎముక విరగాల్సిందే! హాస్పిటల్‌కి వెళ్ళి సిమెంట్‌కట్టు వేయించు కుంటే ఆ నరకం ఎంత కఠోరంగా ఉంటుందో తలిస్తేనే చాలా భయంగా ఉంటుంది. సంవత్సరం చివరిలో ఎంత కాపాడినాడు యేసయ్య!

2004 ఏప్రిల్‌లో మా బాబు వివాహానికి తిరిగి చాల అలసటగా పనిఒత్తిడి వలన వేడిచేసి మోషన్స్, వాంటింగ్స్ పట్టుకున్నాయి. కాని ప్రార్థనతోనే స్వస్థత కల్గింది.

నా గొంతుక (స్వరం) పోయింది. రహస్యంగా ఎలా మాట్లాడుతామో అలాంటి స్వరం అయింది. కన్నీటితో ప్రార్థించగా నాకు మూడు రోజులకు స్వరం వచ్చింది. ఇక పాటలు పాడనేమో, సాక్ష్యం చెప్పడం జరుగదేమో అని దేవుని ప్రార్థనలో ఏడ్చాను. నా యేసయ్య నన్ను ఒక పాత్రగా వాడుకోవటానికి స్వస్థత ఇచ్చారు.

2011లో నాకు విపరీతమైన చలి జ్వరం వచ్చి ఫ్యామిలీ అంతా భయపడినారు. హాస్పిటల్‌కి వెళ్ళకుండా కేవలం ప్రార్థనతో స్వస్థత వెంటనే చేశారు. దేవునికి స్తోత్రములు!

మా వారికి షుగర్ వలన కెటిన్‌బొడీస్ అనే వ్యాధి ప్రవేశించిందని కోమాలోకి వెళ్ళే స్థితి దగ్గరైందని టెస్టులు చేయించమన్నారు. రిపోర్ట్‌లో (ఏమీలేదు)నిల్ అని రావాలని మూడు చర్చిలలో సాక్ష్యం చెప్తానన్నాను. రిపోర్టు ఏమీలేదనే వచ్చింది. హల్లేలూయా! నూతన అద్భుతం!

**(సశేషం)**

# హృదయాలు

గుండాబత్తిని

**మంచి హృదయాలు**

1. వివేక హృదయం - నిర్గమ 28:3; 35:25
2. ఇష్టపడి ఇచ్చెడి హృదయం - నిర్గమ 35:29
3. సర్వసిద్ధ హృదయం - 1 రాజులు 8:61
4. మెత్తని హృదయం (మనస్సు) - 2 రాజులు 22:19; 2 దిన 34:27
5. పొరపులేని హృదయం - 1 దిన. 12:33
6. పవిత్ర హృదయం - కీర్తన 24:4
7. యదార్థ హృదయం - కీర్తన 32:11
8. విరిగినలిగిన హృదయం - కీర్తనలు 34:18
9. నిబ్బర హృదయం - కీర్తన 57:7; 112:7
10. సంతోష హృదయం - సామెతలు 15:13-15
11. దీనహృదయం - యెషయా 66:2
12. నూతన హృదయం - యెహెజ్కేలు 36:26,27
13. స్వస్థతైన హృదయం (రైట్ మైండ్) - మార్కు 5:15
14. నమ్మకమైన (ఆనెస్ట్ అండ్ గుడ్) హృదయం - లూకా8:15

**రోగ హృదయాలు** - మనిషి యొక్క మానసిక రోగాలు లేక హృదయవ్యాధులు 14 రకాలుగా ఉంటాయని బైబిల్ చెబుతుంది.

1. అధైర్యపడిన హృదయం - సంఖ్యా 32:7-9
2. గర్వహృదయం - ద్వితి. 8:13,14; కీర్తన 101:5
3. కఠినహృదయం - ద్వితి. 15:7
4. అగాధహృదయం - కీర్తన 64:6
5. అతిమూర్ఖ హృదయం - సామె 6:14
6. దురాలోచనలు చేయుహృదయం - సామె 6:18
7. కుటిలహృదయం - సామె 12:8
8. దుష్టహృదయం - యిర్మియా 3:17,7:24,11:8,16:12
9. దుష్టాభిప్రాయములుగల హృదయం - యిర్మియా 4:14
10. మోసకరమైన హృదయం - యిర్మియా 17:9
11. వ్యభిచార హృదయం - యెహెజ్కేలు 6:9
12. రాతి హృదయం - యెహెజ్కేలు 11:19
13. మంద హృదయం - లూకా 21:34
14. పిసినారి హృదయం - 2 పేతురు 2:14

# గొల్లపల్లి నతానియేలు



ఒకనాడు ఆ ఊరి మునసబు నతానియేలు గారిని ఊరి వీధులలో కనబడరాదని, బావినీళ్ళు తీయరాదని శాసించారు. కేవలం ఒక అంటరాని వానివలె ఎంచబడ్డారు. అలాగు మసలుతుంటే విన్నవిషయం ఏమనగా, ఆ మునసబు ఆరుబయట మంచం వేసుకొని, రాత్రివేళ నిద్రపోతూ, దూసిన ఖడ్గాన్ని పట్టుకొన్న దూత ఎదురుగా ఒక చెట్టుపై రాత్రంతా ఉండుట చూచి అతని గుండె పగిలి చనిపోయెను. గ్రామానికి చాలాదూరంలో చెట్ల క్రింద మకాం చేసేవారు. తరచూ రావి, మర్రి వృక్షాలక్రింద సేదతీర్చు కొనేవారు. చెట్ల వేరులే ఆయనకు దిండ్లు, కఠినమైనా, నిర్జనా ప్రదేశమైనా భయపడక ప్రయాణం చేసేవారు. ఆయనపడిన అష్టకష్టాలను చూచి ఓదార్చుటకెవ్వరూ లేరు. మండువేసవి లో నడువగా అరికాలు మొదలు శిరస్సు వరకు చెమట మయం. కాగా స్నానానికి వేడినీళ్ళిచ్చే వారుకారు. తన కొరకు విచారించేవారే కరువయ్యారు. స్వగృహం విడిచి పొరుగుగ్రామం వెళ్తే ఇతరుల ఇండ్లే ఆయనకు నిరంతర స్థావరాలు. ఆకలిగొనినపుడు పట్టెడన్నం పెట్టే స్త్రీలే కరువు అయ్యారు. భార్య చేత భోజనం తినే ప్రాప్తి నెలల వరకూ ఉండేదికాదు. ఈ కష్టాలన్నీ అమూల్యమైన కానుకలుగానే ఎంచుకొన్నారు. తన బడలిక పోవుటకు తగినంత విశ్రాంతి ఒక్క దినమైన చిక్కలేదు. కంటికి నిండార నిద్ర ఒకనాడు లేదు. అనేక తిట్లు, అవమానాలు, మోసపు ఆలోచనలు, పగతో అబద్ధాలు, చిక్కు ప్రశ్నలడిగి సిగ్గుపర్చుట మొదలైన వాటినన్నింటిని సహించి ప్రభువు సువార్త ప్రకటించే అనేకులకు మోక్షమార్గం చూపించేవారు.

గొల్లపల్లి వంశంలో ఆయన అమరజీవి, ధన్యుడు. ఆయన ముఖ్య పాఠాలు.

**1. విధేయత :** ప్రభుక్రీస్తు శుభవార్తను చాటించడానికి అఖండ ప్రయత్నం చేసి తాను పూనుకున్న కార్యాలలో సఫలుడైనా మిక్కిలి వినయం గలవారు. తాలూకాలో తానే మొదటి క్రైస్తవుడనని, మొదటి బోధకుడనని, పాత బోధకుడ నని, ఎదుటి వారికంటే జ్ఞానినని, నీతిమంతుడనని ఎన్నడు తలంచలేదు, చెప్పుకోలేదు, అలా నంటించను లేదు. కానీ ఈ చిన్న బిడ్డవలె ఎవరు వినయం గల వారయి యుందురో వారు ఇహపరములందు గొప్పవారని గ్రహించారు.

**2. కులతత్వం లేనివారు :** నిమ్నజాతి నుండి ప్రభువును నమ్మిన మోషే అనే అతనిని తన ఇంటిలో ఉంచుకొని ఆదరించారు. తన కుమారుడు యోహాను పెండ్లికి మోషేను బైటకు తోలివేస్తేనేగాని భోజనానికి రామని బంధు మిత్రు లంతా కట్టుకట్టారు. వందలాది అతిధుల కొరకు వండి సిద్ధపర్చిన భోజనాలు పాడవుటకు ఇష్టపడ్డారు గానీ నిమ్న జాతికి చెందిన ప్రభువు బిడ్డను త్రోసివేయలేదు.

**3. పట్టుదల గలవారు :** పట్టుదల వల్లే పనులన్నీ చేసుకొని కృతార్థుడయ్యారు. ఇది ముమ్మాటికి సత్యం. ఏపనైనా ఆయన పట్టుదలతో సాధించారు.

**4. కష్టజీవి :** చురుకుదనమే ఆయన భాగ్యం. ఎంత పనైనా కష్టంతో సాధించేవారు. బద్ధకమనేది ఆయనకు ప్రాణగండం. చేతి పనియందు సువార్తపనిలో ఇంటిపనిలో కష్టజీవని పేరు. పౌరుషంతో పనిచేసేవారు.

**5. ఆలస్యం చేయనివాడు :** ఏ వేళకు ఏ పనిచేయాలో తీర్మానించుకొని, ఒక్క నిమిషమైనా వృధా చేయక పనిచేసే వారు. అందులోనే తన విశ్రాంతిని పొందేవారు.

**6. విద్యాభివృద్ధి చేయుట :** ఆయన 6 మాసాలు మాత్రం చదివి తన విద్యను వృద్ధి చేసుకొన్నారు. నాలుగు సువార్తలు కంఠస్థం చేసారు. బైబిలులో ముఖ్య వాక్యాలెన్నో కంఠత నేర్చుకున్నారు. బైబిలు చరిత్రలు, యావత్తు బాగా తెలుసు కొని పురుషోత్తమయ్య గారు వ్రాసిన పద్య పుస్తకాలు కంఠత చెప్పేవారు. కీర్తనలు బాగా రచించారు. కఠినశైలి, సులభ శైలిలో కూడ కవిత్వం చేయగలిగారు. శ్లోకాలు వాటి అర్థాలు చెప్పేవారు. ఆరుమాసాల విద్య ఆయనను ఎంత వృద్ధిలోనికి తెచ్చిందో మీరే గ్రహించగలరు.

**7. ధనాపేక్ష లేనివారు :** ఆయనకు ఆతిధ్యం ఇచ్చుట ఎక్కువగా ఉండేది. ద్రవ్యం పరోపకారార్థం ఖర్చు పెట్టేవారు. డబ్బును గూర్చి ఎక్కువగా ఆలోచించేవారు కాదు.

ప్రియులారా! ఈచరిత్ర మీలో ఎలాంటి తలంపులు పుట్టించింది? నతానియేలు గారివలె దేవుని కొరకు గొప్ప కార్యాలు చేయాలని నిరీక్షించు – అనే గొప్ప మూలసూత్రాలు కలిగియున్నామా? నతానియేలు గారు తన పాపాల గురించి పశ్చాత్తాపపడి ఒప్పుకొని దేవుని ఉచితకృప వల్ల క్రీస్తు ద్వారా స్థిరపరచిన రక్షణ పొంది, దేవుని శరణు జొచ్చి, పాటుపడి కృతార్ధులయ్యారు. శిలువ యందానందించి, దానిని తన ప్రసంగముల ద్వారా, కీర్తనలు ద్వారా తెలిపారు. మనమును అట్లే చేయవలెను. నతానియేలుగారు సత్యమును పట్టుకొనుటకు, స్థాపించుటకును, పడిన కష్టములు తెలుసుకొన్నాము. మనమును అట్లేచేయాలి. శతాబ్ధముల నుండి ఆత్మీయ నిద్రలోనున్న మన దేశాన్ని మేల్కొలుపుటకాయన చేసిన ప్రయత్నము మనము వెంబడించాలి. ఈ బ్రహ్మాండమైన పనిలో మనమందరం సహాయపడాలి సుమా! నతానియేలు గారి వలెనే మనము కూడా దేవుని సహాయం వల్ల గొప్ప పనులను పూనుకోవాలి. ఆయన జీవించిన తాలుకా అంతా క్రైస్తవులు కావాలని కోరినట్లు మనం కూడా మన దేశమంతా క్రైస్తవ దేశమయ్యేటట్టు కోరాలి. నతానియేలు గారి వలెనే అనేకులు కూడా దేవుని కలిగి యుండాలని ప్రార్థించాలి.

**ముగింపు :** విలియం కౌపరు అనునొక ఆంగ్ల కవీశ్వరుని మాటలతో ఈ చరిత్రను ముగిద్దాం.

"యుగయుగాల నుండి భూలోకం చేయుచున్న అంగలార్పులన్నింటినీ సర్వేశ్వరుడు ఆలకించాడు. అవి తుదముట్టు కాలం ఆసన్నమౌతుంది. దేనిగూర్చి ప్రవక్తలు ప్రవచించారో, కవీశ్వరులు పాడారో, అట్టి విశ్రాంతి కాలం కూడా వస్తుంది. అప్పుడు లోకంలోని సకల దేశస్తులు మన కొరకు బలియై క్రీస్తు అనే గొర్రెపిల్లకే మహిమ కలుగుగాక అని ఐక్యకంఠంగా పాడుతారు. లోయలలో నివసించేవారు, పర్వతాల మీద నివసించేవారు ఒకరినొకరు ఆహ్వానం చేసుకొంటూ, పరమానందంతో, లోకమంతా, దేశదేశాలు ప్రతిధ్వనించేలా హోసన్నా, జయరక్షకా అని పాడుతారు". ఇట్టి నిరీక్షణతో ఆయన రాకకొరకు ఎదురుచూద్దాం! ఆమేన్!

**(సశేషం)**

**7 వ పేజి తరువాయి భాగం**

సంబంధులు, నేను ఈ లోక సంబంధుడను కాను.

యోహాను 8:23

మరల యేసు – నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక, జీవపు వెలుగు కలిగియుండుడని వారితో చెప్పెను.

యోహాను 8:12

**స్వానుభవము :**

సమాజములో ఉన్న అసమానతలను చూచి, నేను మొదట్లో దేవుడు లేడనుకొనేవాడిని. సైన్సు పాఠాలద్వారా ప్రకృతిని పరిశీలించినపుడు, దేవుడనే వాడొకడున్నాడని అర్ధము చేసుకున్నాను. ఈ సృష్టికి ఒక నిర్మాత, ఒక నియమ నిర్దేశకుడు లేకుంటే, ఈ ప్రకృతి ఇంత క్రమబద్ధంగా నడిచి ఉండేది కాదనే నిర్ధారణకు వచ్చాను.

ఈ నిర్మాత ఎవరా అని తెలుసుకొనుటకు వివిధ మతాల దివ్యగ్రంధాలను పరిశీలించుట ద్వారా యేసుప్రభువు సృష్టికర్త అనియు, పాపుల రక్షకుడనియు తెలుసుకున్నాను.

సత్యమనగా ఎవరికి తెలియును? ఈ లోకములో దానిని ఎవరు వివరించగలరు? దేవుని యొద్దకు చేరుటకు సరైనమార్గమేది? అని వేదము ప్రశ్నిస్తుంది. నేనే మార్గమును, సత్యమును, జీవమునైయున్నాను. నా ద్వారా తప్ప తండ్రి యొద్దకు ఎవరూ చేరలేరని, యేసుప్రభువు పరలోకం నుండి ఈ లోకానికి వచ్చిన దివ్యపురుషుడు గనుక, నాకు చాలా ఆశ్చర్యమనిపించినది. యేసుప్రభువు పరలోకం నుండి ఈ లోకానికి వచ్చిన దివ్యపురుషుడు గనుక, ఆయన పంలోకానికి దారి చూపిస్తానంటే నమ్మశక్యంగానే ఉంది.

అందుచేత యేసుప్రభువు మాటలను నమ్మి, నేను ఆయన యొద్దకు చేరాను. ఆయన నాకు మోక్షమార్గము చూపుట మాత్రమే గాక, నా జీవితములో ఎదురయ్యే అనేక సమస్యలకు పరిష్కారమార్గము కూడ చూపిస్తూ శాంతి, సంతృప్తి, సంతోషముగల పథంలో ఆయన నన్ను నడిపిస్తున్నారు. మార్గము వెదికేవారికి మేలుకరంగా ఉంటుందన్న ఆశతో ఈ సత్యాన్ని తెలియచేస్తున్నాను.

# బేర్ బాప్టిస్టు చర్చి

ప్రియ స్నేహితులారా!

మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు నామములో మీకు శుభాభివందనములు తెలియజేయుచున్నాను.

సేవాభారం కలిగి క్రీస్తుప్రేమను పంచుటకు మిషనెరీలు నూరు సంవత్సరాల క్రితం మన దేశానికి వచ్చి వ్యయప్రయాసలకోర్చి నిర్మించిన మూడు పెద్ద మిషన్ ఆసుపత్రులు

1. అమెరికన్ బాప్టిస్టు మిషన్ ఆసుపత్రి, నెల్లూరు (1897)
2. క్లౌమెమోరియల్ ఆసుపత్రి, ఒంగోలు (1916)
3. విక్టోరియా మెమోరియల్ ఆసుపత్రి, హన్మకొండ (1919)

ఈ మూడు ఆసుపత్రులు ఆయా ప్రాంత ప్రజలకు ఎనలేని వైద్య పరిచర్యలు చేసి గొప్ప పేరు గడించాయి. అంతేకాకుండ నర్సులకు సుశిక్షణ ఇచ్చిన ఈ మూడు పెద్ద నర్సింగ్ పాఠశాలల ద్వారా శిక్షణపొందిన కేరళ, తమిళ నాడు, ఆంధ్ర నర్సులెందరో స్వదేశంలో, విదేశాలలో స్థిరపడి గొప్ప సేవ చేయుచున్నారు.

తమిళనాడు – రాయవెల్లూరులో 1902 సంవత్సరం “మేరి టేబర్ షల్” ఆసుపత్రి (తల్లిబిడ్డల కొరకు) మొదలు పెట్టబడి, డినామినేషన్లు వేరైన – ఒకే గురితో, ఒకే ధేయంతో అందరు కలిసి పనిచేసిన కారణంగా వెల్లూరు క్రిష్టియన్ మెడికల్ కాలేజి హాస్పిటల్గా రూపొంది దినదినాభివృద్ధి చెందుతూ, ఆసుపత్రిలో సేవచేసిన వారికి , చేయుచున్నవారికి అక్షయపాత్రలా నిలిచింది సి.యం.సి. ఆసుపత్రి. మనకున్న మూడు ఆసుపత్రులు బాప్టిస్టు నాయకుల హయాములో మూతపడడం మన దురదృష్టం. మనకున్న మూడు మిషన్ ఆసుపత్రులలో హన్మకొండ, ఒంగోలు ఆసుపత్రులను చూచినవారు – ఒకప్పుడు ఇచ్చట ఒక పెద్ద మిషన్ఆసుపత్రి ఉండేది అని చెప్పుకునే పరిస్థితి ఏర్పడింది.

ప్రస్తుతం మన కంటికి కనిపిస్తున్న నెల్లూరులోని బాప్టిస్టు క్రిష్టియన్ ఆసుపత్రి – ప్రధమంలో దీనిని అమెరికన్ బాప్టిస్టు మిషన్ ఆసుపత్రిగా పిలిచేవారు. మొదట తల్లిబిడ్డల ఆసుపత్రిగా ఎందరికో జన్మనిచ్చినది, అనంతరం జనరల్ ఆసుపత్రిగా ప్రాణాపాయంలోనున్న ఎందరికో ప్రాణం పోసింది. నిరుపేదలకు నాణ్యమైన వైద్యం ఉచితంగా చేసి అందరి మన్ననలు పొందింది.

1993వ సంవత్సరం శతవార్షికోత్సవము జరుపుకొని జిల్లాలో ఒక మంచి ఆసుపత్రిగా పేరుప్రతిష్టలు సంపాదించుకొన్న బాప్టిస్టు క్రిష్టియన్ ఆసుపత్రిలో 38 సంవత్సరాలు వైద్యసేవలందించిన చివరి మిషెనరి. డాక్టర్ బేరమ్మ, అనంతరం ఆసుపత్రిపాలన, ఆర్థికస్థితి స్తంభించిపోయింది. ఆ కారణంగా 1994 సంవత్సరం నుండి కుంటుకుంటూ నడుస్తున్న ఆసుపత్రి 2003 సం॥ నాటికి నడువలేని స్థితికి చేరింది.

ఈ ఆసుపత్రి కొరకు – మిషనెరీ డేవిడ్డౌని దొర గారు స్థలం ఎందునిమిత్తమై కొన్నాడో, ఏ ఉద్ధేశ్యంతో ఆసుపత్రి నిర్మించారో అదే ఉద్ధేశ్యం నెరవేరాలని ఎంతగానో ప్రార్థించాము. ఆసుపత్రి కొరకు దైవసేవకులు, సంఘాలు, వ్యక్తులు ప్రార్థించాలని మేము కోరాము. ఈ ఆసుపత్రిలో తిరిగి వైద్యసేవలు జరగాలని ఎంతోమంది ప్రార్థించారు. వారి ప్రార్ధనలకు జవాబే నేడు ప్రారంభించబడిన డా॥బేర్ క్లినిక్ అని మేము గాఢంగా విశ్వసిస్తున్నాము.

**బేర్ బాప్టిస్టు చర్చి :**

పై చర్చిని బి.సి. ఆసుపత్రి చాపల్నందు గత పది సంవత్సరాలుగా ఆసుపత్రిలో పనిచేసినవారు, రిటైర్ అయినవారు నడుపుకొంటున్నారు. మన మధ్య సేవచేసిన మనందరికి సుపరిచితురాలైన డా॥బేరమ్మను మరచిపోకూడదన్న కారణంగా ఆమెపేరుతో చర్చిని ఏర్పాటుచేసుకున్నాము.

యువకుడైన రెవ.డేవిడ్గారు చర్చి పాస్టరుగా ఉన్నారు. సంఘపరిచర్యలో ఎంతో ఉత్సాహంగా పనిచేయుచున్నారు. మాది చిన్నసంఘము కాని మేము దేవుని పేరిట

తలపెట్టి చేసేపనులు గొప్పవని తెలియజేయుటకు ఎంతో సంతోషిస్తున్నాము.

**ది డే ఆఫ్ మిషన్ :**

అణగారుచున్న మన పూర్వీకులను ఆదరించి, విద్యాబుద్ధులు నేర్పించిన మన ప్రియ మిషెనరీలను, వారి సేవలను గుర్తు చేసుకొని, వారికి హృదయపూర్వక నివాళులు అర్పించుటకు "ది డే ఆఫ్ మిషన్" అనే కార్యక్రమము ప్రతిసంవత్సరము మార్చి 24వ తేది బేర్ బాప్టిస్టు చర్చి నిర్వహిస్తుంది. డినామినేషన్స్ బేధంలేకుండా అందరిని ఆ కార్యక్రమమునకు ఆహ్వానిస్తున్నాము. ఆ సందర్భమున ఒక దైవసేవకుని ద్వారా వాక్యపరిచర్య జరుగుతుంది. ఒక దైవసేవకునిగాని లేక సాంఘిక సేవచేస్తున్న వారిని ఒకరిని సన్మానిస్తాము. ఆ క్రమములో 2010 సం॥ మార్చి 24వ తేది, నెల్లూరులోని ఆమంచర్లలో అనాథ శరణాలయము నడుపుతున్న శ్రీమతి జయాఫిలిప్స్ గారిని సగౌరవంగా సత్కరించినాము.

ఆనాటి కార్యక్రమమునకు హెబ్రోను చర్చి పాస్టర్‌గారైన రెవ.డేవిడ్ దయాసాగర్‌గారు అధ్యక్షత వహించగా జూవెట్ బాప్టిస్టు చర్చి సీనియర్ పాస్టర్ బిసిటిసి. జిఎస్ రెవ.డి.జె.అగస్టీన్‌గారు వాక్యపరిచర్య గావించారు. అనంతరం వారు ఒక సవాల్ మా ముందు ఉంచారు. బిసి ఆసుపత్రిలో మీరెందుకు ఒక క్లీనిక్ మొదలుపెట్టి సేవ చేయకూడదు? అని భారమైన బాధ్యత మా పై పెట్టి తన వంతుగా 5000రూ. విరాళం ప్రకటించారు. అనంతరం రెవ. డేవిడ్ దయాసాగర్‌గారు 5000రూ. విరాళం ప్రకటిస్తూ ప్రతినెల 1000రూ. క్లినిక్‌కొరకు వారి చర్చినుండి ఇస్తామని ప్రకటించారు. వీరు చేసిన వాగ్దానం మాకెంతో ప్రోత్సాహం ఇచ్చినది. వెంటనే మా చర్చి ఎగ్జిగ్యూటివ్ మెంబర్స్ కూడికకు హాజరైనవారు కలిసి 17,000రూ. ప్రామిస్‌చేసి చర్చి ట్రెజరర్‌కి ఇవ్వడం జరిగింది.

**బేర్ క్రిష్టియన్ ఆసుపత్రి, చీరాల :**

పై ఆసుపత్రి 1995 సం॥ నుండి పూర్తిగా మూసివేయబడియున్నది. ఈ ఆసుపత్రిని డా॥ఫ్రెడ్రిక్ గారు తిరిగి తెరవాలని ప్రయత్నముచేస్తున్న సమయంలో కొందరు – ఇంతపెద్ద ఆసుపత్రిని ఎలా తెరుస్తావు, నీకేమైనా పిచ్చా అని నిరుత్సాహపర్చారట. కాని డా॥ఫ్రెడ్రిక్‌గారు ధృడ సంకల్పంతో దేవునిపై విశ్వాసముతో ప్రారంభించిన పని 2006 సం॥ నాటికి కార్యరూపం దాల్చినది. ప్రస్తుతం ముగ్గురు డాక్టర్లున్నారు. వారిలో ఒకరు డా॥ఫ్రెడ్రిక్ గారి సతీమణి. డా॥ఫ్రెడ్రిక్‌గారు గుంటూరు ఎ.సి. కాలేజి ప్రిన్సిపాల్‌గా చేసి, ప్రస్తుతం సిఎంఎఐ. ఎపి సెక్రెటరీగా ఉన్నారు. 2010 ఆగష్టు 7వ తేదిన ఏడుమంది బేర్ బాప్టిస్టు చర్చి నుండి చీరాలవెళ్ళి వారి ఆసుపత్రిని చూచి రావడం జరిగింది. పెద్ద వయస్సులో ఉండి డా॥ఫ్రెడ్రిక్ గారు చేయుచున్న గొప్ప పనిని చూచి మేము స్ఫూర్తి పొందినామని తెలుపుటకు సంతోషిస్తున్నాము. వీరిని ఆగష్టు 17వ తేది డా॥బేర్ క్లినిక్ ప్రారంభోత్సవ సందర్భమున ఆహ్వానించి సవినయంగా సత్కరించినాము.

**ఒకే ధ్యేయం ఒకే నాథం :**

మన కళ్ళముందున్న మిషన్ ఆసుపత్రిని లేవనెత్తుదాం, రాయిరాయి చేర్చి, చేయిచేయి కలిపి కట్టుకొందాం, నిలబెట్టుకొందాం. దేవుడు ప్రేరేపించిన కొలది సంఘాలు, సంస్థలు, సంఘకాపరులు, సువార్త సేవకులు, శ్రేయోభిలాషులుగా, ప్రార్థన, ఆర్థిక, వస్తుసహాయాలను అందించగోరుచున్నాము. భావితరాలా వారికి ఈ మిషన్ ఆసుపత్రిని ఒక తీపిగుర్తుగా నెల్లూరులో నిలుపుదాం! స్వచ్ఛందంగా వచ్చి సహాయంచేయగల యువకులను ఆహ్వానిస్తున్నాము.


**కె.జె.డబ్ల్యు.జయకుమార్**
సెక్రెటరీ
బేర్ బాప్టిస్టు చర్చి
డా॥ బేర్ క్లీనిక్, బి.సి. హాస్పిటల్
రైల్వే ఫీడర్స్ రోడ్డు, నెల్లూరు – 2
**సెల్ : 9441844028**

# యిర్మియా ప్రవక్త

యిర్మియా అంటే "యెహోవా స్థాపించును" అని అర్థము. యెషయా ప్రవక్తను చంపించిన హిజ్కియా కుమారుడైన మనష్షే పరిపాలనానంతరము హిల్కియా కుమారునిగా క్రీ.పూ. 687- 642లో యెరూషలేముకు మూడుమైళ్ళ ఈశాన్యదిశలో ఉన్న అనాతోతులో యిర్మియా జన్మించాడు. అనాతోతు బెన్యామీనీయుల ప్రదేశము. నాలుగు వందల సంవ్సరముల క్రితము రాజైన సొలోమోను యిర్మియా పితరుడైన అబ్యాతారును 'షిలోహు' యాజకత్వము నుండి బహిష్కరించినందుకు అనాతోతులో ఇశ్రాయేలు దేవునికి బలిపీఠము నిర్మించుకొని జీవించారు. (1రాజులు 2:19-27)

దక్షిణాది రాష్ట్రమయిన యూదా ఆఖరి అయిదుగురు రాజుల కాలములో జీవించాడు. అల్లకల్లోలాలు, మరణాలు ఇతని కాలములో ఎక్కువగా జరిగినందున ఇతను శోధించే ప్రవక్తగాను, హతసాక్షి అయిన ప్రవక్తయైయుండెను. యోరూషలేము దేవాలయము నాశనమగునని ప్రవచించి అది తగలబడుట చూచాడు.

యెషీయ రాజు యొక్క పదమూడవ సంవత్సర పరిపాలనలో (క్రీ.పూ. 636) లో యిర్మియా బాలుడైయుండగానే ప్రవచనము అతని యొద్దకు వచ్చింది. అయితే "ప్రభువా! నేను బాలుడను, మాట్లాడలేను" అని అన్నాడు. "నీవు గర్భములో రూపింపబడకమునుపే నిన్నెరిగితిని. నీవు గర్భము నుండి బయటపడకముందే నేను నిన్ను ప్రతిష్టించాను. జనములకు నిన్ను ప్రవక్తగా నియమించాను. నేను బాలుడనని అనవద్దు. నేను నిన్ను పంపు వారందరి యొద్దకు నీవు పోవలెను. నీకాజ్ఞాపించిన సంగతులన్నియు చెప్పవలెను" అన్నాడు. యెహోవా చెయ్యిచాచి యిర్మియా నోట ఉంచి "ఇదిగో నేను నీనోట నా మాటలను ఉంచియున్నాను. పెల్లగించుటకును, విరుగగొట్టుటకును, నశింపజేయుటకును, పడద్రోయుటకును, కట్టుటకును, నాటుటకును నేను ఈ దినమున జనులమీదను, రాజ్యములమీదను నిన్ను నియమించియున్నాను" అని అన్నాడు. యిర్మియా 2:9,10

"జరగబోయే ఘోర ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ఈ స్థలమందు నీకు కుమారులైనను, కుమార్తెలైనను పుట్టకుండునట్లు నీవు వివాహము చేసుకొనకూడదు" అన్నాడు.

రాజైన యెషీయ పుట్టకముందే 300ల సంవత్సరాలకు ముందే యూదా దేశమునుండి యెరోబాము వద్దకు ఓ ప్రవక్త వచ్చి ఇతని పుట్టుకను గూర్చి ప్రవచించాడు. యెషీయ రాజు చేసిన మతసంస్కరణలన్నిటిలో యిర్మియా ప్రముఖపాత్ర వహించాడు. అయితే యూదారాజు ఐగుప్తు రాజైన ఫరోనెకో మీదికి అనవసరముగా యుద్ధమునకు పోయి మరణించడం ద్వారా యిర్మియాకు దేవుని విషయమైన గొప్ప ఆశ లేకుండాపోయింది. యూదామీద యెషీయ కుమారుడు ఇరవైమూడేండ్ల యెహోయాహాజును రాజుగా చేసాడు.

ఐగుప్తురాజు యూదయమీదకు వచ్చి అతని తొలగించి అతని తమ్ముడు యెహోయాకీమును రాజుగా చేసాడు. ఈ సమయములో బబులోను గొప్ప సామ్రాజ్యముగా ఏర్పడుతున్నది. యిర్మియా యెరూషలేములో ఉండి మారుచున్న కాలపరిస్థితులను గమనించుచున్నాడు. బబులోను ఈజిప్తును కెర్కెమీషు యుద్ధంలో ఓడించింది. యెహోయాకీము ఈజిప్టు రాజు సహాయముతో బబులోనుకు వ్యతిరేక యోచనలు చేయసాగాడు.

యెరూషలేము ప్రజలు ఏదిఏమైనా దేవాలయము భద్రముగా ఉంది కాబట్టి ఏ కీడు రాదని భావించారు. యిర్మియా మాత్రము రాబోయే అపాయము గురించి ప్రవచించి చెబుతున్నాడు. అబద్ధప్రవక్తలు ప్రజలకు ఏది ఇష్టమో అదే ప్రవచించి చెప్పసాగారు. యూదాప్రజలు దేవుని తట్టు తిరుగకపోతే "షిలోహు"కు పట్టిన గతే యెరూషలేముకు పడుతుందని చెప్పాడు. అప్పుడు యిర్మియాను బంధించి "ఈ మనుష్యుడు మరణమునకు పాత్రుడు" అన్నారు. యూదా అధిపతులలో కొందరు కలుగజేసుకొని అతనిని మరణము నుండి తప్పించారు.

తృటిలో ప్రాణాపాయము నుండి తప్పించుకొనినప్పటికి దేవుని వాక్యమును ప్రకటించుటకు మరలా ప్రేరేపించబడ్డాడు. యిర్మియా 20:9లో ఇలా అంటున్నాడు. "ఆయనపేరు నేనెత్తను ఆయన నామమును బట్టి ప్రకటింపను అని నేననుకొంటినా? అది నా హృదయములో అగ్నివలె మండుచు నా ఎముకలలోనే మూయబడయున్నట్టున్నది. నేను ఓర్చియోర్చి విసికియున్నాను. చెప్పక మానలేను" అన్నాడు.

ఇశ్రాయేలు జనాంగములోనికి అన్యజనుల ఆచారములు ప్రవేశించి చిన్నపిల్లలను బలిగా అర్పించే "హిన్నోము" లోయలోనికి వెళ్ళి – సైన్యములకధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. మరలా బాగుచేయ నశక్యమైన కుమ్మరి పాత్రను ఒకడు పగులగొట్టునట్లు నేను ఈ జనమును పగులగొట్టబోవుచున్నాను అని ఓ కుండను తీసుకొని వెళ్ళి వారి మధ్యన పగులగొట్టాడు. అప్పుడు 'పాషూరు' అనే దేవాలయపు ముఖ్య అధికారి యిర్మీయాను పట్టుకొని కొరడాలతో కొట్టించి ఆ రాత్రే చెరసాలలో వేయించాడు.

యిర్మీయా రాజు దగ్గరకి వెళ్ళి – ప్రజలను బలవంతంగా శ్రమపెట్టుచున్నందున ఖండించాడు. క్రీస్తు పూర్వం 600సంవత్సరములు యాత్రికులు యెరూషలేమునకు యూదా ప్రాంతములన్నిటినుండి వచ్చే తొలిరోజు ప్రారంభ మయినది. తర్వాత 'బారూకు' అనబడే తన స్నేహితుడు మరియు శిష్యుని పిలిచి ఇలా వ్రాయమన్నాడు. అది ఓ కాగితపు చుట్టమీద ఓ సంవత్సరమంతా వ్రాయబడింది. తన ఇరవైరెండు సంవత్సరాల సేవ అంతా వ్రాయించి తన ప్రవచనాలను తీసుకొని వెళ్ళి చదవమన్నాడు. ఎందుకంటే యిర్మీయా దేవాలయములో ప్రవేశించటానికి నిషేదించ బడ్డాడు. బారూకు అలానే చేశాడు. దేవాలయములో ఆ ప్రవచనాలను వినిన ప్రజలందరు హాహాకారాలు చేసారు. యూదారాజపుత్రులు ఈ ప్రవచనాలను రాజుకు వినిపించా లన్నారు. ఆ కాగితం చుట్టలను రాజు దగ్గరకు తీసుకొని వెళ్ళి చదివారు. రాజు జాగ్రత్తగా విని అవసరమైనప్పుడెల్లా కత్తితో ఆ భాగాలను కోసి చివరికి రాజపుత్రులు మొదలగు వారంతా వారిస్తున్నా వినకుండా ఆ మొత్తాన్ని నిప్పులలో వేసి కాల్చివేసి యిర్మీయాను, బారూకును బంధించమన్నారు. కాని అప్పటికే వారిద్దరు దాగుకొనినారు.

యిర్మీయా ఇంకొక గ్రంధమును తీసుకొని లేఖకుడగు నేరియా కుమారుడైన బారూకు చేతి కప్పగింపగా అతడు యిర్మీయా నోటిమాటలనుబట్టి యూదారాజైన యెహోయాకీము అగ్నిలో కాల్చిన గ్రంధపు మాటలన్నిటిని వ్రాసెను. మరియు ఆ మాటలేకాక అట్టివి అనేకములు అతడు వాటితో కూర్చెను.

597లో యెహోయాకీము రాజు చనిపోయాడు. 17సంవత్సరాల వయస్సున్న అతని కుమారుడైన యెహోయాకీను మూడునెలల పరిపాలన అనంతరం బబులోను రాజైన నెబుకద్నెజరు యెరూషలేము మీద తొలిసారి దండెత్తి ఎనిమిదివేలమంది ప్రధానులను రాజ వంశస్తులను, పనితనముగల పనివారిని బబులోనుకు చెరగా తీసుకొని పోయాడు.

రాజైన యెషీయ కుమారుడైన సిద్కియా అనే అతనిని నెబుకద్నెజరు యూదా సంహాసనము మీద కూర్చోబెట్టి వెళ్ళాడు. యిర్మీయా సిద్కియాతో బబులోను రాజుకు లోబడి రాజ్యము చేసుకో. ఈజిప్టు భక్తులైన కొందరు పెద్దల కూటమిని ఐగుప్తుతో కలిసి బబులోను మీద కుట్ర చేయవద్దన్నాడు. కానీ సిద్కియా రాజు తన రాజ్యములోని ఐగుప్తు పక్షమువారిని ఎదిరించే ధైర్యము లేకుండినది. బబులోను మీద తిరుగుబాటు జయకరమని చెప్పేటప్పుడు ప్రవక్తల ప్రవచనాలను వినవద్దని యిర్మీయా చెప్పాడు. వారిలో ముఖ్యుడైనవాడు అబద్ధప్రవక్తయైన హనన్యా. అతనితో యిర్మీయాకు ఎల్లప్పుడు వాగ్వివాదము జరుగు చుండేది. ఇక్కడ బబులోను చెరలోనున్నవారు యెరూష లేములో ఉన్నవారికి తమ చెరవిడిపించే ప్రయత్నాలు చెయ్యమని గొడవచేసేవాడు. అప్పుడు యిర్మీయా ఓ ప్రత్యేక మైన ఉత్తరం బబులోను చెరలోని వారికి వ్రాశాడు. అదే ఇరవై తొమ్మిదవ అధ్యాయము.

చెరలోనున్న యూదావారిని రక్షించడం కోసం ఈ చెర చాలాకాలం కొనసాగుతుంది అని యిర్మీయా చెప్పే వాడు. దేవుడు వారిని ఏ దేశములో చెరగా ఉంచాడో అక్కడే వారు సుఖంగా ఉండటానికి నేర్చుకోమన్నారు. ఇది దేవుని ఏర్పాటు అని చెప్పాడు. అక్కడే పెండ్లిండ్లు చేసుకొని పిల్లలను కని, ఆ దేశములో క్షేమము కొరకు ప్రార్ధించమన్నాడు. ఆ దేశము సమాధానముగా ఉంటే మీరు కూడా క్షేమముగా ఉంటారు అని చెప్పాడు.

ఈ మాటలకు యూదాలో యిర్మీయాను బహు శ్రమలకు గురిచేసారు. ఇలా ప్రవచించాడు 23:9

**ప్రవక్తలను గూర్చినది :–** యెహోవాను గూర్చియు ఆయన ప్రశస్తమైన మాటలను గూర్చియు నా గుండె నాలో పగులుచున్నది. నా ఎముకలన్నియు కదులుచున్నవి. నేను మత్తిల్లిన వానివలెను, ద్రాక్షరసవశుడైన బలాఢ్యునివలెను ఉన్నాను అన్నాడు.

యిర్మీయా ప్రలాపములను వినినప్పటికి సిద్కియా రాజు తనకిష్టము లేకుండినా బబులోను రాజ్యమునకు వ్యతిరేకముగా ఐగుప్తులోను మిగిలిన చిన్నరాజ్యముల

కూటమిలో చేరాడు. అప్పుడు బబులోను రాజు మరలా యెరూషలేము మీదికి వచ్చి పెద్దప్రాకారము పట్టణము లన్నిటిని నాశనము చేసి క్రీ.పూ.588లో యెరూషలేము మీదికి వచ్చాడు.

యెరూషలేము దేవాలయమును కాపాడే ఉద్దేశ్య ముతో యిర్మియా సిద్కియా రాజుతో బబులోనుకు లొంగి పొమ్మని బతిమలాడాడు. ఏ జనులు బబులోను రాజు కాడి క్రిందికి తమ మెడను వంచి అతనికి దాస్యము చేసెదరో ఆ జనమునకు తమ దేశములో కాపురముండనిచ్చెదను. వారు తమ భూమిని సేద్యపరచుకొందురు. నేను వారికి నెమ్మది కలుగజేతును - ఇదే యెహోవా వాక్కు అన్నాడు. 27:12

పట్టణములో ఉన్న పెద్దలు ఐగుప్తు తొత్తులకు ఈ సలహా నచ్చలేదు. యిర్మియాను దేశద్రోహిగా చెప్పారు. అతనిని చంపాలని చూచేవారు అదనుకొరకు కాచి ఉన్నారు. పట్టణమంతా గందరగోళంగా ఉన్నప్పుడు యిర్మియా తన సొంత పనిమీద తన ఊరైన "అనాతోతు"కు వెళ్తుంటే అతనిని పట్టుకొని బబులోను వారికి రహస్యాలు చేరవేస్తున్నాడు అని అతనిని ఓ ఊబిలో పడవేశారు. ఆ ముసలి ప్రవక్త అక్కడ చనిపోతాడని వారి నమ్మకము.

కొద్దిరోజులైన తర్వాత సిద్కియారాజు యిర్మియాను రహస్యంగా పిలిపించి దేవుని వద్దనుండి ఏదైనా వర్తమానము ఉన్నదా? అని అడిగాడు. అందుకు యిర్మియా "నీవు బబులోను రాజుకు అప్పగింపబడతావని" నిర్మొహమా టముగా చెప్పాడు. అయితే తనను మరలా ఆ ఊబిలోనికి పంపవద్దని బ్రతిమలాడాడు.

సిద్కియారాజు యిర్మియాని కొంచెం మేలైన కారాగారములో ఉంచమని చెప్పి పట్టణంలో రొట్టెలు పూర్తిగా అయిపోయేటంత వరకు అతనికి భోజనము పెట్టమని చెప్పాడు.

చెరసాలలో ఉండి కూడా అతను హెబ్రూజనులకు మేలు చెయ్యాలనుకొన్నాడు. ఈ పట్టణములో నిలుచువారు కత్తివలనగాని, క్షామమువలనగాని తెగులువలనగాని, చచ్చెదరు. మేలుచేయుటకు కాదు, కీడు చేయుటకై నేను ఈ పట్టణమునకు అభిముఖుండనైతిని గనుక బయటకు వెళ్ళి మిమ్మును ముట్టడి వేయుచున్న కల్దీయులకు లోబడు వారు బ్రతుకుదురు. దోపుడు సొమ్ము దక్కినట్లుగా వారి ప్రాణము వారికి దక్కును అని ప్రవచించాడు. 21:9

అంతవరకు యిర్మియామీద జాలివుండిన కొందరు రాజపుత్రులు కూడా కోపగించి యిర్మియాని చంపమన్నారు. అయితే రాజు అతని చంపకుండా నీళ్ళులేని బురదవున్న అతి లోతైన గుంటలోకి దించి అక్కడ అతను చనిపోయేటట్లు వదలమన్నాడు. అప్పుడు రాజు ఇంటివాడైన ఎబెద్మెలెకు అనబడిన కూషీయుడు రాజు దగ్గరకి వెళ్ళి బ్రతిమలాడి ఒప్పించి యిర్మియాను బయటకు తీసి రక్షించాడు.

586 క్రీ.పూ.నాలుగవనెల తొమ్మిదవ రోజున యెరూషలేము కాల్చబడింది. దేవాలయము నేలమట్టము అయింది. సిద్కియారాజు తన కుమారులు కత్తివాత చంప బడటం కన్నులార చూచిన తర్వాత అతని కండ్లు తీసివేసి బబులోనుకు అతని తీసుకొనిపోయారు.

నెబుకద్నెజరు యిర్మియాను దయగా చూశారు. తను బబులోను అయినా రావచ్చు లేదంటే యెరూషలేములో విడువబడిన వారిదగ్గర ఉండవచ్చును అని చెప్పాడు.

తన గవర్నరయిన గెదల్యాతో యిర్మియాను ప్రత్యేకముగా చూడమని చెప్పి బబులోను వెళ్ళిపోయాడు. తరువాత గెదల్యాను ఇష్మాయేలు అనే రాజవంశీయుడు చంపి రాజకుటుంబీకులతోపాటు యిర్మియాను కూడా ఐగుప్తుకు తీసుకొనివెళ్ళాడు.

ఐగుప్తులో కూడా ఈ హెబ్రీయులు అన్యదేవతలను పూజించటం మొదలుపెట్టారు. అక్కడ అతని ప్రవచనము- ఐగుప్తు దేశవాసము చేయుచున్న యూదులందరి గూర్చి ఇశ్రాయేలీయుల దేవుడును సైన్యములకధిపతియైన యెహోవా వాక్కు యిర్మియాకు ప్రత్యక్షమై ఇలాగు సెలవిచ్చి నది. నేను యెరూషలేము మీదకును యూదా పట్టణము అన్నిటిమీదకిని రప్పించిన కీడంతయు మీరు చూచుచూనే యున్నారు. మీరైనను మీ పితరులైనను ఎరుగని అన్య దేవతలకు మీరు నమస్కరించుచు అకాశవాణి అని పూజింప వద్దని ఎలుగెత్తి ప్రవచించారు.

యిర్మియా ఒంటరిగానే జీవించాడు. కదలని కాంక్రీటు పిల్లరులాగా నిలబడ్డాడు. దేవునికి ఒక్కమనిషి చాలు అని నిరూపించాడు. తను దేవునివలన పిలువబడిన పిలుపుకు తగినట్లుగా జీవించి తరతరాల మానవజాతికి సరిపోయే ప్రవచనాలను అందించాడు. అతని మరణమును గురించిన సమాచారము తెలియకపోయినా అతను యూదా ప్రజల మధ్యలో హతసాక్షి అయ్యాడని నమ్ముతారు.

# సువార్తలలోని యేసు కథ



ధనవంతులంటే యేసుప్రభువుకు వ్యతిరేకభావం లేదు. కానీ ఆ ధనమే ఈ లోకంలో మనం ఉండగా పరలోక రాజ్యములో ప్రవేశించకుండా, అడ్డువస్తుంది. మానవుడు దేవునిమీద ఆధారపడి జీవించకపోతే దేవుని వెంబడించ లేడు. విస్తారమైన ధనార్జనచేసి అదంతా స్వార్థానికి వాడు కోవడం వలన ఇప్పుడున్న జీవితాలలో నెమ్మది ఉండదు. రాబోయే జీవితంలో పరలోకము ఉండదు అని ప్రభువు చెప్పాడు.

ఇతరులతో పంచుకోవడం అనేది దేవుని వలననే కలుగుతుంది. కాబట్టి ఈ రాబోయే జీవితములో ఒక మనిషి యొక్క స్థితి ఏమిటో ఈ లోకములో ఇప్పుడు జీవించుచున్న మనుష్యుల యొక్క నడవడిక చెబుతుంది.

ధనవంతుడు తన ఇంటి వాకిట్లో పడివున్న లాజరును చూసి జాలిపడలేదు. అంటే ఇక ఎవరు లాజరు స్థితిలో ఉండి తన వద్దకు వచ్చినా వారికి కూడా సహాయం చెయ్యడు. నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించుము అనిన దేవుని ఆజ్ఞను నెరవేర్చలేడు.

సంతోషం రెండు రకములు. మొదటిది మనం సంపాదించుకొని, మనం అనుభవిస్తుంటే కలిగేది. రెండవది మన సంపాదనను ఇతరులతో కలసి పంచుకొన్నప్పుడు ఇతరులు సంతోషిస్తూ ఉంటే మనం చూసి పొందే ఆనందం. మొదటిది మన హృదయాన్ని సంకుచితపరచి కఠిన పరుస్తుంది. అందువలన దేవునికార్యము మన హృదయము లలో వేరుపారనందున మనహృదయం రాతినేల అయినందు వలన ఫలించదు. వేరుపారని చెట్టు అసలు ఫలింపదు.

ధనవంతుడు ప్రతిదినము బహుగా సుఖపడు చుండెడివాడు. తన ఆలోచనలన్నీ తను ధరించబోయే ఊదా రంగు బట్టలును, సన్నపు నారవస్త్రములు ధరించుకొనుటకై యుండేవి. ఒక సుఖము తర్వాత మరియొక సుఖము కొరకైన ఆలోచనలతో దేవుని మరచాడు. దేవుని చిత్తము తన జీవితము విషయములో ఏమిటో గ్రహించలేదు. తన కియ్యబడిన డబ్బు ఎలా ఉపయోగించి దేవుని సంతోషపరచ గలడో ఆలోచించే సమయము లేదు. అలా ఆలోచిస్తే తన ఇంటి వాకిట పడియున్న లాజరును గురించి ఆలోచించే వాడే! తను ఇప్పుడు జీవించే జీవితము తరువాత జీవితానికి సిద్ధపాటు అని గ్రహించి పరలోకములో తన ధనము కూడ బెట్టుకొనేవాడు. మరణం తర్వాత జీవితములో వాడుకోవ దానికి భూలోకములో ఏమి దాచుకోలేదు.

లాజరు నీతికార్యాలు చేశాడని బైబిలులో వ్రాయ బడలేదు. కానీ అవినీతికార్యాలు చేయటానికి అతని దగ్గర ఏమీలేదు. అడుక్కొని కానీ, అప్పుచేసికానీ, ఈలోకములో తన స్థితిని మార్చుకోవడానికి ప్రయత్నించలేదు. కానీ దేవుని యందు విశ్వాసముంచాడు. ఇప్పుడు కురుపులతో ఉన్న శరీరం అశాశ్వతము అని, శాశ్వత జీవమిచ్చే దేవుని మీద దృష్టివుంచాడు. అందువలన అబ్రాహాము రొమ్మున ఆనుకొని యున్నాడు. రొమ్మున అనుకొనుట అనగా భోజనమునకు సహపంక్తిలో కూర్చుని ఉండటము. యూదుల భోజనపద్ధతి లో ప్రక్కనున్న వానితో మాట్లాడాలంటే తలను కుడిచేతి మీదుగా త్రిప్పి – అంటే ప్రక్కనున్న వాని రొమ్మునకు తన వీపు ఆనేటట్లుగా తిరిగి మాట్లాడుట. మనం భోజనమునకు కూర్చున్నప్పుడు ఎదురుగా ఉన్నవారితో మాట్లాడుతాము. ఇక్కడ రొమ్మున ఆనుకొనే ప్రసక్తే లేదు. కాని యూదుల భోజన పద్ధతిలో రొమ్మున ఆనుకోకుండా మాట్లాడలేరు.

ఈ లోకములో ధనవంతుని ఇంటివాకిట కుక్కలతో పడియున్నాడు. చాలా స్వల్పకాలమే! ధనవంతుని కంటే ముందుగా పరలోకమునకు వెళ్ళాడు.

మనం ఈ లోకములో ఎంతకాలము జీవించినా వెనుకకు తిరిగి చూస్తే అంతా నిన్నటివలెనే కనిపిస్తుంది. కనుక ఇక్కడ జీవించిన కొద్దికాలము విచారపడకుడి, అనుమానము కలిగియుండకుడి. ఈ లోకపు జనులు వీటన్నిటిని వెదుకుదురు.

**ఇవి మీకు కావలయునని మీతండ్రికి తెలియును.** మీరైతే ఆయన రాజ్యమును వెదకుడి. వాటితో కూడ ఇవి మీకనుగ్రహింపబడును. చిన్నమందా! భయపడకుడి. మీకు రాజ్యము అనుగ్రహించుట మీ తండ్రికి ఇష్టమైయున్నది.

మీకు కలిగిన వాటిని అమ్మి ధర్మము చేయుడి. పరలోకములో అక్షయమైన ధనము సంపాదించుకొనుడి అని యేసుప్రభువు చెప్పారు.

ప్రభువు ఎక్కడ ఉన్నా ఏమి చేస్తున్నా ఎక్కడ నడుస్తున్నా ఏమి మాట్లాడినా అదంతా శిష్యుల హృద

యాలలో రకరకాల ఆలోచనలు రేకెత్తిస్తున్నాయి. ధనవంతుని గురించి, ధనము కూర్చుకొనే విషయము గురించి దానధర్మాలు చేసే విషయం అన్నీ వింటున్నారు.

శిష్యులలో ఎవరి దగ్గర డబ్బులులేవు. దానధర్మాలు చెయ్యటానికే కాదు, తమ సొంతానికి వాడుకోవడానికి కూడాలేవు. యేసుప్రభువు వెంట తిరగుతున్నవారు సమృద్ధిలో లేరు. అనేకసార్లు వీరంతా ఆకలిగొన్నారు. అట్లాంటిట్లాంటి ఆకలికాదు, ఓర్చుకోలేక కంకులు చేతిలోనే నదుస్తూతిన్నారు. అయినా వారు ప్రభువు మీద ఫిర్యాదు చెయ్యలేదు.

ధనవంతుడు, లాజరు ఉపమానములు - ధన వంతుడు పరిసయ్యులకు నిదర్శనము అని అర్థమవుతుంది. ఇప్పుడు ప్రభువు మాటలు శిష్యుల హృదయాలను వేధించు చున్నవి. మనుష్యులకు వచ్చే అభ్యంతరాలన్నీ మనుష్యుల వలననే కలుగుతాయి. అయితే ఇప్పుడు శిష్యులు ఏమి చెయ్యాలి. అభ్యంతరాలు కలుగజేసినవానికే భయంకరమైన మరణశిక్ష. అంటే దేవునిబిడ్డలకు తను కలుగజేసిన అభ్యంతరము వలన తనే మరణించితే మంచిది.

కీడు కలుగజేసిన సహోదరుని ఒక్కరోజులో ఏడు మారులు నీయెడల తప్పుచేసిన ఏడుమారులు (ఒక్కరోజులో) నీయెడల తప్పుచేసినయెడల అతనిని క్షమించమన్నాడు. అతని క్షమింపవలెను. ఇది మానవులు చెయ్యగలిగిన పనియేనా? శిష్యులు ఆలోచించుకుంటున్నారు. అంతగా క్షమించేహృదయం వారికున్నదా? అలా చెయ్యాలంటే వారికి విశ్వాసమున్నదా? ప్రభువు ఇంకొకమాట అన్నాడు.

మీలో ప్రతివాడును తన సహోదరుని హృదయ పూర్వకముగా క్షమింపనియెడల నా పరలోకపు తండ్రియు ఆ ప్రకారమే మీ యెడల చేయును అన్నాడు.

పేతురు - యోహాను వైపు చూచాడు. ఇది సాధ్యమా? అన్నట్లు.

క్షమింపమని చెప్పాడు. కాబట్టి మనకిష్టమున్నా లేకున్నా ప్రభువుచెప్పాడు కాబట్టి క్షమిస్తాము. అయితే నా పరలోకపు తండ్రి హృదయాలోచన ఎరిగి దేవుడు మెచ్చేటట్లు హృదయపూర్వకముగా క్షమించాలని అంటున్నాడు.

యోహాను ప్రభువుకు దగ్గరగా రావటం పేతురు చూచాడు. ఇప్పుడు ఈ ప్రశ్నకు సమాధానము దొరుకుతుంది అని అనుకొన్నాడు. ఇది సాధ్యమవ్వాలంటే అందుకు సరిపడ విశ్వాసము మనకు ఉండాలి కనుక ఆ విశ్వాసము ప్రభువే ఇవ్వాలి అనుకొన్నాడు యోహాను, యాకోబు ప్రక్కన నిలుచుండగానే - మా విశ్వాసము వృద్ధి పొందించు ప్రభువా! అన్నాడు.

యేసు తలెత్తి చుట్టూ ఉన్న శిష్యులను ఒక్కొక్కరిని చూచాడు. ఆ సమయములో పేతురు యోహాను దగ్గరగా వచ్చాడు. మీకు ఆవగింజంత విశ్వాసముగలవారైతే ఈ కంబళి చెట్టును చూచి నీవు వ్రేళ్ళతో కూడా పెళ్ళగింపబడి సముద్రములో నాటబడుదువని చెప్పినప్పుడు అది మీకు లోబడును అన్నాడు.

సమస్య ఇప్పుడు ఇంకా జఠిలమయింది అనుకొన్నాడు పేతురు. తన సహోదరుని హృదయపూర్వకముగా ప్రేమించటానికి కావలసినంత విశ్వాసము అనుగ్రహించమంటే ప్రభువు ఆవగింజంత విశ్వాసము చాలును అంటున్నాడు. అంటే ఇప్పుడు మనము మనకు ఆవగింజంత విశ్వాసము ఉన్నదో లేదో పరిశీలించుకోవాలా? అనుకోసాగాడు. కానీ ప్రభువు పేతురు హృదయాన్ని ఆలోచనలన్నిటిని ఓ చిన్న ఉపమానముతో .....

'పొలం దున్నటానికి కాని, పశువులను మేపుటకు కాని మీలో ఎవరికైనా ఓ దాసుడు ఉంటే - వాడు పొలంలో నుండి ఇంటికి వచ్చినప్పుడు వెంటనే భోజనము చెయ్యి, నువ్వు చాలా పనిచేసి కష్టపడిపోయావు అని అంటాడా? అనడు. పైగా ముందు నేను భోజనము చెయ్యాలి కనుక నాకు నువ్వు భోజనము సిద్ధపరచి నేను తినటం ముగించే వరకు నా ఎదురుగా నిలుచుండు అని అంటాడేగాని, దాసుడు చేసిన పనులకై అతని మెచ్చుకొనడు కదా! కాబట్టి మీరు కూడా దేవుడు మీకాజ్ఞాపించుచున్నవి నెరవేర్చి మేము చేయవలసినవే చేసాము అయినా మేము నిష్ప్రయోజకుల మైన దాసులమని దేవునికి చెప్పాలి' అన్నాడు పేతురు వైపు చూస్తూ.

చిన్నపిల్లలతో పెద్దవారు ఏది చెప్పినా తర్కము లేకుండా ఎలా నమ్ముతారో మనంకూడా దేవుడు చెప్పినవన్నీ మన మంచి కొరకేనని నమ్మాలి కదా! వాటిలో ఉన్న లోతైన అనుభవాలు మనము తర్కించి తెలుసుకోలేము అని ఆయన భావము కదా! అన్నాడు నతనయేలు ఫిలిప్పు చెవిలో.

ఇదంతా ఏమీ కాదు. దేవుని హృదయపూర్వకముగా ఎవరు ప్రేమిస్తారో వారందరికి ఆజ్ఞలు అనుసరించటానికి తేలికగా ఉంటాయి అన్నాడు ఫిలిప్పు.

**(సశేషం)**

# North East West South వార్తలు

## శబరిమల అయ్యప్ప మకరదీపం మానవ సృష్టే - టీడీబీ బోర్డు

### *2008, ఆగష్టు పత్రికలో ఈ విషయం వెలుగులోకి తెచ్చిన హన్నాకృప*

**కొచ్చి :** మకర సంక్రాంతి రోజున భక్తులకు దర్శనమిచ్చే మకరదీపం మానవసృష్టి అని శబరిమలలో అయ్యప్ప ఆలయాన్ని నిర్వహించే ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు (టీడీబీ) అంగీకరించింది. శబరిమలలో జరిగిన తొక్కిసలాటలో ఈ ఏడాది 102 మంది మృతి చెందిన నేపథ్యంలో కొన్ని హేతువాద సంఘాలు దాఖలు చేసిన పిటీషన్ విచారణ సందర్భంగా సోమవారం కేరళ హైకోర్టుకు సమర్పించిన ప్రమాణ పత్రంలో (అఫిడవిట్) బోర్డు ఈ విషయాన్ని స్పష్టం చేసింది. పొన్నాంబలమేడు కొండల్లో కనిపించే వెలుగుగానీ, దీపంగానీ 'మకరజ్యోతి' కాదని టీడీబీ కార్యదర్శి పీఆర్ అనిత పేర్కొన్నారు. దీపారాధన సమయంలో కనిపించే 'మకరజ్యోతి' మాత్రం ఒక నక్షత్రమని, అందులో మానవ కల్పితమేమీలేదని స్పష్టం చేసారు.

పొన్నాంబలమేడు కొండల్లో కనిపించే వెలుగును దివ్యశక్తిగా బోర్డు ఎప్పుడూ ప్రచారం చెయ్యలేదని ఆమె తెలిపారు. బోర్డు అధికారులూ దానినో అతీంద్రియ మానవశక్తిగా ఎప్పుడూ చెప్పలేదని వెల్లడించారు. బోర్డు 1949లో ఏర్పడిందని, అంతకుముందు నుంచే అక్కడి కొండల్లో ఆదివాసీలు పూజలు చేసి దీపాలు వెలిగించేవారని, ఆ తర్వాత కొన్నిసంస్థలు ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాయని వివరించారు. ఈ విషయంలో ప్రభుత్వం ఎటువంటి మూఢ నమ్మకాలను ప్రోత్సహించడంలేదని అనిత పేర్కొన్నారు. 'దీపారాధన' కొనసాగించేందుకు అనుమతించాలని బోర్డు చేసిన విజ్ఞప్తికి జస్టిస్ టిబీ రాధాకృష్ణన్, జస్టిస్ సతీశ్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం అంగీకరించింది. దీపారాధనలను అనుమతించకపోవడానికి కారణాలేవీ కనిపించడం లేదని వ్యాఖ్యానించింది. కొండల్లో ప్రవేశించి దీపారాధన చేయడం తమ పనికాదని అటవీ అధికారులు పేర్కొనడాన్ని కోర్టు తిరస్కరించింది. అటవీశాఖ, పోలీసు అధికారులు కలిసి దేవస్థానం బోర్డుకు సహకరించాలని ఆదేశించింది. దీపారాధన విషయంలో సందిగ్ధత తొలగినందున ఈ కేసును ఇంకా కొనసాగించవద్దని, భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్నందున ఇంతటితో దానికి ముగింపు పలకాలని న్యాయస్థానానికి కేరళ ప్రభుత్వం, బోర్డు విజ్ఞప్తి చేసాయి.

## మధ్యప్రదేశ్‌లో క్రైస్తవుల సామాజిక బహిష్కరణ

**మే4, మధ్యప్రదేశ్** :- మధ్యప్రదేశ్‌లోని శిర్పని గ్రామంలోని క్రైస్తవులను ఆ గ్రామ సర్పంచ్ సామాజిక బహిష్కరణ చేశారు.

వివరాలలోకి వెళ్తే క్రైస్తవులు ఇల్లుకట్టుకోవడంపై ఆంక్షలు విధించాడు. క్రైస్తవులకు బావులవద్ద నీళ్ళు నిషేధించాడు. ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయగా పోలీసులే క్రైస్తవులపై ఐ.పి.సి. సెక్షన్ 151 క్రింద – గుంపుగా ఉండి అల్లరిచేయడం అనే నేరం – నేరాన్ని మోపి కేసు నమోదు చేశారు.